# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 39 | విశాఖపట్నం | 9-11-2025 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 39 | VISAKHAPATNAM | 9-11-2025 SUNDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.


అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934

## పలాస పట్టణంలో

# గాలి కృష్ణుడు

# కామ లీలలు

- ఆ కుటుంబం ఇంట్లో అద్దెకు ఉండటమే నేరమా!
- మైనర్ బాలికతో కామాలీలలతో కొట్టుమిట్టాడుతున్న ఇంటి యజమాని
- అమ్మాయిని బెదిరించి లోబర్చుకొని కడుపు చేసిన గాలి కృష్ణుడు
- ఒకవైపు పది మంది చనిపోతే, మరోవైపు గాలి కృష్ణుడు కామలీలంట
- బుద్ధిలేని డాక్టర్ గడ్డి తిన్నాడు అంట
- ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌ను తుంగలో తొక్కి అబార్షన్ చేసిన కార్డియాలజిస్ట్ కానీ కార్డియాలజిస్ట్
- ఈ సమాజంలో అధికారి టిడిపి నేత గాలి కృష్ణుడును, దశాబ్దాల డాక్టర్‌ను ఏమి చేయాలి?

(పతాకం మేజర్ న్యూస్)


ఒక వైపు తొక్కిసలాటులో పదిమంది చనిపోతే, పలాసలో టీడీపీ నేత "గాలి" మైనర్"'' యువతితో ""కింద పెట్టి "తొక్కు తున్నాడంట. అధికార పార్టీకి చెందిన టిడిపి నేత ఇంట్లో అద్దెకు దిగిన ఓ యువతి జీవితాన్ని రాసలీలలతో కింద పడేసి తొక్కుతూ జీవితాన్ని నాశనం చేసిన పలాస శ్రీకృష్ణుడు.. టిడిపి నేత గాలి కృష్ణుడు. వరసకు మనవరాలు అవుతున్న యువతతో కామంతో కొట్టి మిట్టాడుతూ శ్రీకృష్ణ లీలలు ప్రదర్శించాడు. ఈ విషయం పలాస ప్రజల్లో ఆ నోట ఈనోట "గాలి" కింద పడేసి తొక్కుతున్నాడని ఆ మైనర్ యువతికి కడుపు రావడంతో బాధితురాలు కుటుంబాన్ని భయపెట్టి శ్రీకృష్ణుడు లీలలు ప్రదర్శించి కంట్రోల్‌లోకి తెచ్చుకున్నాడు. పలాస నియోజకవర్గంలో దశబ్దాల కాలము నుండి జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్‌కి తేడా తెలియని ఓ డాక్టరు ఆసుపత్రికి ఆ యువతిని గాలి కృష్ణుడు తీసుకెళ్లారు. ఆ యువతిని పడుకోబెట్టి గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్ చేసేసాడు అని విశ్వసనీయవర్గాల ద్వారా సమాచారం. సభ్య సమాజంలో తల ఎత్తుకోలేని విధంగా మనవరాలు వరసకయ్యే యువతిని పాడుచేసిన గాలి కృష్ణుడు అధికార పార్టీకి చెందిన నేత కావడంతో బాధిత కుటుంబం కిమ్మన అనకుండా, ఎక్కడ పరువు పోతుందని భయంతో మింగలేక, చావలేక పేద కుటుంబంపై కనీసం మానవత్వం లేకుండా, మందలించకుండా, డాక్టర్ వృత్తికే చేటు తీసుకొచ్చిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మెడికల్ నామ్స్ మరియు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ప్రకారం వైద్య వృత్తిని తుంగలో తొక్కి 'దశాబ్దాల కాలం' డాక్టర్ డబ్బులు కోసం ఏదైనా చేస్తాడు అనేది స్పష్టమవుతుంది. అధికార పార్టీ నేత చెబితే అవసరం అనుకుంటే చంపేయడానికి కూడా డాక్టర్ వెనకాడని అర్థమవుతుంది. ఇలాంటి డాక్టర్‌ను ఏం చేయాలి.. సమాజం ముందు దోషిగా నిలబెట్టాలి అని పలాసలో ఉన్న కొంతమంది మహిళా సంఘాలు భావిస్తున్నారు. ఈ డాక్టరు డబ్బు కోసము ఏదైనా చేస్తాడంట.. దశాబ్దాల కాలం నుండి ఈ డాక్టర్ చేసిన పనులకు ప్రజలును కార్డియాలజిస్ట్ పేరు చెప్పుకొని దారుణాతి దారు ణంగా దోచేస్తున్నాడంట. ఈ సమాజంలో ఇట్లాంటి డాక్టర్లు అవసరమా? యువతను కాపాడవలసిన డాక్టరు టిడిపి అధికారి పార్టీకి చెందిన గాలి కృష్ణుడు కామలీలలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని మహిళా సంఘాలు వాపోతున్నాయని బోగట్టా. అయితే "దశబ్దాల "డాక్టర్ అబార్షన్ చేసిన పనికి ఫుల్ బిందాస్ గా," గాలి కృష్ణుడు" ఫ్రీ అయిపోయాడు అంట.

**మైనర్ బాలికపై చేసిన అగత్యానికి, టిడిపి నేతని ఏమి చేయాలి? అబార్షన్ చేసిన డాక్టర్ని డబ్బు కోసం గడ్డి తిన్న ఆ దుర్మార్గుడిపై, ఆసుపత్రి లేకుండా వైద్య వృత్తి లేకుండా ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ద్వారా మైనర్ యువతకి అబార్షన్ చేసిన డాక్టర్, పేరుకి జనరల్ ఫిజీషియన్, కార్డియాలజిస్ట్ పేరుతో ప్రజలను పట్టిపీడిస్తున్న ఈ డాక్టర్‌పై, గాలి కృష్ణుడుపై, గాలికృష్ణుడుకు ఎమ్మెల్యే భర్తపై 'పత్యేక శీర్షిక' అతి త్వరలో**

## కృష్ణుడికి గాలి వీచింది అది రేపే

### అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగింది

# త్వరలో భారీ ఈవెంట్లు: చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్:** విశాఖలో ఈ నెల 14, 15వ తేదీల్లో జరిగే పెట్టుబడుల సదస్సు ఈ సారి నిర్మాణాత్మకంగా జరగనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రెజెంటేషన్, ఎగ్జిక్యూషన్, ఎగ్జిబిషన్, ఒప్పందాలు ఇలా వివిధ రూపాల్లో 2 రోజుల సదస్సు సాగనుందని మీడియాతో చిట్ చాట్?లో వెల్లడించారు. అత్యాధునిక సాంకేతిక అంశాలపై అధ్యయనం కూడా ఉంటుందన్నారు. ప్రతి వ్యక్తి అకౌంటబిలిటీ పరిధిలోకి వచ్చి రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వీఆర్వోల వరకూ బాధ్యతగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు.క్వాంటమ్ కంప్యూటర్ సిద్ధమైంది: ఇప్పుడు జరుగుతున్న ఒప్పందాలు, పెట్టుబడుల సదస్సుకు సంబంధం లేకుండా దేనికదే విడివిడిగా నడుస్తాయని తెలిపారు. పెట్టుబడుల సాధనలో లోకేశ్? క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చే ప్రముఖులు, పెట్టుబడిదారులకు విశాఖ సదస్సు కొత్త అనుభూతినిస్తుందని అన్నారు. క్వాంటమ్ కంప్యూటర్ సిద్ధమైందని, ఇక షిప్మెంటే మిగిలిందని వెల్లడించారు. అనుకున్న సమయానికి క్వాంటమ్ కంప్యూటర్ అమరావతికి వచ్చేలా అడ్డంకులు అధిగమిస్తున్నామని తెలిపారు.సమస్య ఎందుకు పరిష్కారం కావట్లేదో బాధితుడికి స్పష్టంగా అర్థమయ్యేలా తెలిపే విధానం తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు (తరువాయి 2వ పేజీలో)

### మా జీవితాంతం అనంతపురం నేలకు

# రుణపడి ఉంటాం: లోకేశ్



**అనంతపురం, పతాకం న్యూస్:** టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను ఎప్పటికీ మరువబోమని, వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. భక్త కనకదాస 538వ జయంతిని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం లోకేశ్ ప్రసంగించారు. తన పాదయాత్రలో ఇచ్చిన హామీ (తరువాయి 2వ పేజీలో)


పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా.. అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా.. పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### ప్రగతిశీల బాట

ప్రతిష్టాత్మక జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ఎన్నికల్లో వామపక్ష ఐక్య కూటమి ప్యానెల్ విజయదుందుభి మోగించడం ప్రస్తుతం ఆధిపత్యం చెలాయించేందుకు దారులు వెతుకుతున్న విద్వేష, విభజన రాజకీయాలకు ప్రతిఘటన. వివిధ సాకులతో లెఫ్ట్ ఐక్యతను కించపరిచే ప్రయత్నాలు అడుగడుగునా సాగినప్పటికీ, ఈ స్పష్టమైన తీర్పు మూడు విద్యార్థి సంస్థల కూటమి రూపొందించిన లౌకిక, ప్రజాస్వామ్య సూత్రప్రాయమైన విధానం ఔచిత్యాన్ని నొక్కి చెప్పింది. జెఎన్‌యుఎస్‌యు నాలుగు ప్రధాన ప్యానెల్ పదవులకు, 42 కౌన్సిలర్ పోస్టులకు ఓటింగ్ జరగ్గా 67 శాతం పోలింగ్ నమోదైంది. ఆ రోజు సాయంత్రం నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగగా గురువారం సాయంత్రానికి తుది ఫలితాలొచ్చాయి. అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి.. నాలుగు ప్రధాన ప్యానెల్ పదవులను లెఫ్ట్ యూనిటీ భారీ మెజార్టీలతో కైవసం చేసుకొని క్లీన్‌స్వీప్ చేసింది. పలు కౌన్సిలర్ పదవులను సైతం లెఫ్ట్ యూనిటీ గెలిచింది. గత ఎన్నికల్లో సహాయ కార్యదర్శి పదవి ఒక్కటీ నానాగడ్డికరిచి దక్కించుకున్న బిజెపి అనుబంధ సంఘం ఎబివిపి, ఈ సారి ఆ స్థానాన్ని సైతం కోల్పోయి మొత్తానికే తుడిచిపెట్టుకుపోయింది. జెఎన్‌యును తన విద్వేష రాజకీయాలకు కేంద్రంగా మార్చుకొనేందుకు కుట్రలు పన్నుతున్న బిజెపికి ఈ ఎన్నికల ఫలితాలు పెద్ద షాక్.

అటు కేంద్రంలో ఇటు ఢిల్లీ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాల అండదండలు, ఆర్‌ఎస్‌ఎస్, విద్వేష కుతంత్రాలు పుష్కలంగా కలిగిన ఎబివిపి పై వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్‌ఎఫ్‌ఐ, ఎఐఎస్‌ఎ, డిఎస్‌ఎఫ్‌లు జెఎన్‌యుఎస్‌యు ఎన్నికల్లో వీరోచితంగా పోరాడి మట్టికరిపించడం మామూలు విషయం కాదు. జెఎన్‌యు ఎన్నికలంటే యావత్ దేశానికి, ముఖ్యంగా విద్యార్థులకు, యువతకు అమితమైన ఆసక్తి. జెఎన్‌యులో ఆలోచనలు సంఘర్షిస్తాయి. అభివృద్ధి నిరోధక, ప్రగతిశీల శక్తుల మెదళ్లు ఘర్షిస్తాయి. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై నిరంతరం తూలనాత్మక చర్చలు చేసే వేదిక జెఎన్‌యు. ప్రజాస్వామ్యానికి, మానవ హక్కులకు ఎక్కడ ముప్పు వాటిల్లినా ప్రశ్నించి నిరసించి గళమెత్తే గొంతుక. అభివృద్ధి నిరోధకులపై ఉక్కు పిడికిలి. నిరంకుశత్వానికి, మతోన్మాదానికి, కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాలకు జై కొట్టే ఆర్‌ఎస్‌ఎస్‌కు, బిజెపికి జెఎన్‌యు ఆ విధంగా వైవిధ్యంగా విలక్షణతతో ఉండటం ఎంత మాత్రం ఇష్టం లేదు. తన సహజసిద్ధ ఏకరూప సిద్ధాంతంతో యూనివర్శిటీలో వైషమ్యాలను రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నాయి. జెఎన్‌యు ఎన్నికల్లో ఎబివిపిని గెలిపించేందుకు, లెఫ్ట్ కూటమిని ఓడించేందుకు యూనివర్శిటీ పాలకవర్గం చేసిన ప్రయత్నాలు ఎన్నో కనిపిస్తాయి. పాలస్తీనాపై అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న వికృత యుద్ధోన్మాదాన్ని జెఎన్‌యు విద్యార్థులు నిరసించడం బిజెపికి, ఆర్‌ఎస్‌ఎస్‌కు కంటగింపు. అమెరికా మార్గదర్శకత్వంలో నాటో కూటమి ఉక్రెయిన్‌కు సహకరించి రష్యాపైకి దండెత్తడం తప్పని జెఎన్‌యు విద్యార్థులు ఖండిస్తే బిజెపి, సంఘ్ తట్టుకోలేవు. సిఎఎను నిరసించినా, 370 ఆర్టికల్ రద్దుపై నిలదీసినా, మతతత్వ శక్తుల పాశవిక దాడులపై గొంతెత్తినా, ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాడినా, చివరికి యూనివర్శిటీలో సమస్యలపై ఆందోళనలు చేసినా నేతల అక్రమ అరెస్టులు, పోలీస్ బల ప్రయోగాలు, కఠినమైన కేసులు నిత్యకృత్యమయ్యాయి. బిజెపి సర్కారు ఒక వైపు నూతన విద్యా విధానం పేరిట విద్యను కార్పొరేటీకరిస్తూ, మరో వైపు యూనిర్శిటీ పరిపాలనలో సంఘ్ పరివార్ అనుకూలురను చొప్పించి హిందూ జాతీయ ప్రాజెక్టు అమలుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ రాజకీయాలను, విధానాలను వ్యతిరేకిస్తూ ఇటీవలి కాలంలో విద్యాసంస్థల ఎన్నికల్లో వామపక్ష, ప్రగతిశీల శక్తులు గెలుపొందుతున్నాయి. తాజాగా జెఎన్‌యు, పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్శిటీ మొదటి దశ ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ విజయభేరి మోగించింది. మొత్తం 117 కౌన్సిలర్ స్థానాలకు గాను 68 చోట్ల ఎస్‌ఎఫ్‌ఐ గెలిచింది. రెండవ దశ ఎన్నికల్లో ప్రధాన ప్యానెల్ పోస్టులనూ ఎస్‌ఎఫ్‌ఐ కైవసం చేసుకుంటుందని ఆశించవచ్చు. బిజెపి, సంఘ పరివార్ మతతత్వ, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రగతిశీల, ప్రజాస్వామ్య ఉద్యమాలు అనివార్యమైనవి.

## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్
# శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయని కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించింది. మొత్తం 19 రోజుల పాటు జరగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధికారికంగా వెల్లడించారు. శీతాకాల సమావేశాల నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు."పార్లమెంటరీ వ్యవహారాల అత్యవసర పరిస్థితులకు లోబడి, డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ఆమోదించారు" అని కిరణ్ రిజిజు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో సమావేశాల నిర్వహణకు మార్గం సుగమమైంది. త్వరలోనే ఈ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించనుంది.

## శంషాబాద్ విమానాశ్రయంలో
# ప్రయాణీకుల ఆందోళన



**హైదరాబాద్, పతాకం న్యూస్:** శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు శనివారం ఆందోళన చేపట్టారు. వియత్నాం ఎయిర్‌లైన్స్ కు చెందిన వీఎన్-984 విమానం శుక్రవారం రాత్రి శంషాబాద్ నుంచి వియత్నాంకు వెళ్లాల్సి ఉంది. కానీ సాంకేతిక సమస్య తలెత్తడంతో అధికారులు సర్వీసును నిలిపివేశా0రు. 200 మంది ప్రయాణికులు రాత్రంతా విమానాశ్రయంలోనే ఉండిపోయారు. ఈ క్రమంలో ఎయిర్‌లైన్స్ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. మరోవైపు భారీ మరమ్మతుల కారణంగా ఈ విమాన సర్వీసును పూర్తిగా రద్దు చేస్తున్నట్లు శనివారం ఉదయం 11 గంటలకు అధికారులు ప్రకటించారు. రీషెడ్యూల్ చేసిన విమానంలో ప్రయాణికులను పంపిస్తామని, అలా వెళ్లడానికి ఇష్టం లేని ప్రయాణికులకు పూర్తిస్థాయిలో టికెట్ డబ్బులు రీఫండ్ చేస్తామని హామీ ఇచ్చారు. కౌలాలంపూర్ వెళ్లాల్సిన విమానంలోనూ సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో నిర్దేశించిన సమయం కంటే 6 గంటల ఆలస్యంగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరింది. ఢిల్లీలో తలెత్తిన ఏటీసీ సాంకేతిక సమస్య వల్ల ఢిల్లీ, ముంబయి, శివమొగ్గ విమానాలు రద్దయ్యాయి. గోవా వెళ్లాల్సిన విమానం ఆలస్యంగా బయలుదేరింది.

## త్వరలో భారీ ఈవెంట్లు: చంద్రబాబు
(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. పరిష్కారం కాని సమస్యలకు ఉన్న సాంకేతిక అడ్డంకులపై వివరంగా బాధితుడికి తెలియాలన్నారు. కిందిస్థాయిలో ఉన్న అవినీతి నిర్మూలనకు సమగ్ర చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముందు పెండింగ్ ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించాల్సి ఉందని, దీనిపై ఇప్పటికే అధికారులకు ఆదేశా లిచ్చామన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రెవెన్యూ అంశాలు సంక్లిష్టంగా మారా యని మండిపడ్డారు. సున్నితమైన అంశాలను జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉందని, 22ఏ నిషేధిత జాబితా భూములపైనా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు విధిగా ప్రజా దర్బార్‌లు నిర్వహించాల్సిందేనని తేల్చిచెప్పారు. ప్రజా సమస్యలు పట్టించుకోం అంటే కుదరదన్నారు. లోకేశ్ ఆదేశాల తర్వాత ఎమ్మెల్యేల్లో కదలిక వచ్చి అన్ని నియోజకవర్గాల్లో ప్రజా దర్బార్?లు నిన్న జరిగాయన్నారు. సమస్య తన వద్దకు వస్తేనే పరిష్కారమవుతుందనే భావన ఉండకూడదని, ప్రతి సమస్యా ఎక్కడికక్కడ పరిష్కారమయ్యే వ్యవస్థను ఏర్పాటు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

హైదరాబాద్ స్థాయిలో భారీ ఈవెంట్లు: అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని, హైదరాబాద్ స్థాయిలో ఇక్కడా భారీ ఈవెంట్లు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్రభుత్వం కూడా ఆ స్థాయిలో భారీ ఈవెంట్లను ప్రోత్సహిస్తోందన్నారు. తమన్ మ్యూజికల్ నైట్, విజయవాడ ఉత్సవ్, ప్రస్తుతం జరుగుతున్న ఇళయరాజా మ్యూజికల్ నైట్ వంటివి అమరావతికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నాయని తెలిపారు.

భారీ పెట్టుబడులతో ఏపీ దూసుకెళ్తోంది: ఓ వైపు భారీ ఈవెంట్లు, మరోవైపు భారీ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తోందని వ్యాఖ్యానించారు. తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలో దాదాపు 6,000 కోట్ల పెట్టుబడి పెడుతుండటం శుభపరిణామమన్నారు. పార్టీ కమిటీలు వీలైనన్ని నెలాఖరులోగా పూర్తి చేస్తామని, పార్లమెంట్ కమిటీల మీద కసరత్తు ముమ్మరంగా సాగుతోందని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి అన్ని కమిటీలు పూర్తి చేసి పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తామన్నారు.

## ఆ 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వండి : సీఎం చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్:** పింఛన్లు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొనని 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. టిడిపి కార్యాలయ సిబ్బందితో శనివారం ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాల్సిందేనని స్పష్టం చేశారు. పింఛన్లు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గనని 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. వివరణ తీసుకున్నాక చర్యలకూ వెనకాడబోమని సిఎం హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను కలుపుకొని వెళ్లాలని సూచించారు.

## ప్రజలు ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలి : మంత్రి భరత్



**కర్నూలు పతాకం న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ కొత్తగా ప్రారంభించిన ఇంద్ర ఏసి బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం స్థానిక ఏపీఎస్ఆర్టీసీ వన్ డిపో గ్యారేజ్ లో విశాఖపట్నంకి మూడు ఇంద్ర ఏసి బస్సులను టీజీ భరత్ పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ బస్సులు ప్రారంభించడానికి ఆర్ఎం, టి. శ్రీనివాసులు కృషి చాలా ఉందని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ముందుందని చెప్పారు. ఇందులో భాగంగా ప్రస్తుతం విశాఖపట్నం కు సూపర్ లగ్జరీ బస్సులు తిరుగుతున్నాయని వాటి స్థానంలో ఇంద్ర ఏసి బస్సులను నడపడం ఆనందదాయకమని చెప్పారు. ప్రయాణికులు పర్యాటక ప్రదేశాలను చూడటానికి కర్నూల్ నుండి విశాఖపట్నంకి, విశాఖపట్నం నుండి కర్నూలుకి వచ్చి చూసే అవకాశం కలుగుతుంది అన్నారు. గత నెలలో కర్నూలు జిల్లాలోని ప్రైవేటు బస్సులో ప్రయాణికులు ప్రయాణిస్తూ ప్రమాదానికి గురై 19 మంది ప్రాణాలు కోల్పోవడం చాలా విచారకరం అన్నారు. ఆ బస్సుల్లో రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఆటోమేటిక్ సిస్టం ఏర్పాటు చేసి ఉంటే 19 మంది ప్రమాదంలో చనిపోయి ఉండేవారు కాదని చెప్పారు. ఆల్ ఇండియాలో అన్ని వసతులను ఎన్డీఏ ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఆర్.ఎం, టి. శ్రీనివాసులు మాట్లాడుతూ .. ఈ బస్సు ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల 45 నిమిషాలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు విశాఖపట్నం చేరుతుందన్నారు. అలాగే విశాఖపట్నంలో మధ్యాహ్నం రెండు గంటల 45 నిమిషాలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు కర్నూలుకు చేరుకుంటుందని తెలియజేశారు. అతి త్వరలో కర్నూలుకు 50 ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నట్లు చెప్పారు. సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణానికి ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని ప్రయాణికులను ఆయన విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ నాయకుడు హర్షద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రయాణికులకు ప్రయాణ సౌకర్యాలను కల్పించడంలో మంత్రి టీజీ భరత్ పాత్ర ఉందన్నారు. పుణ్యక్షేత్రాలు చూసి వచ్చేందుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వన్ డిపో మేనేజర్ కె. సుధారాణి, టు డిపో మేనేజర్ కె.ఎల్. కె. శర్మ ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రుణపడి ఉంటాం: లోకేశ్
(మొదటిపేజీ తరువాయి)

మేరకు ఇకపై కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తున్నామని, ఇది తన జీవితంలో మరిచిపోలేని రోజ అన్నారు. తన యువగళం పాదయాత్రలో కురుబ సోదరుల సమస్యలను దగ్గర నుంచి చూశానని, వారి కోరిక మేరకే కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించామని లోకేశ్ గుర్తుచేశారు. కురుబల ఆరాధ్య దైవమైన బైరప్ప గుడులను టీటీడీ సహకారంతో నిర్మిస్తామనిపూజారులకు గౌరవ వేతనం అందించేందుకు త్వరలోనే జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కురుబ కమ్యూనిటీ భవనాలను రాబోయే 12 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గొర్రెల పెంపకందారుల కోసం షెడ్ల నిర్మాణం, బీమా సౌకర్యం, దాణా, మేత భూముల సమస్యలను పరిష్కరించి వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని, టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని లోకేశ్ అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌ను మూడుసార్లు, హరికృష్ణను ఒకసారి, బాలకృష్ణను మూడుసార్లు గెలిపించిన ఘనత ఈ జిల్లాదేనని గుర్తు చేసుకున్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భైరవానితిప్ప ప్రాజెక్టును టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, జిల్లాలో హార్టికల్చర్‌కు చేయూతనిచ్చి తలసరి ఆదాయంలో రాష్టంలో మూడో స్థానానికి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా జిల్లాలో సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థ లైసెన్సు పునరుద్ధరణకు కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. టీడీపీ హయాంలోనే కురుబ సామాజిక వర్గానికి రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్ర్యం వచ్చిందని లోకేశ్ అన్నారు. కురుబ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.300 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎస్.రామచంద్ర రెడ్డి, బీకే పార్ధసారధి, నేటి మంత్రులు సవిత, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు వంటి ఎందరో కురుబ నేతలను టీడీపీ ప్రోత్సహించిందని వివరించారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన చూశామని, బీసీలపై దాడులు జరిగాయని విమర్శించారు. అందుకే ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు.

# 10 కేజీల గంజాయితో మహారాష్ట్ర యువకుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు.



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలంలో శనివారం నర్సీపట్నం డిఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూరల్ సీఐ రేవతమ్మ పర్యవేక్షణలో గొలుగొండ ఎస్సై రామారావు బృందం శనివారం ఉదయం అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకుంది. ఎస్ఐ పి. రామారావు తెలిపిన వివరాల ప్రకారం గొలుగొండ మండలం చిన్నయ్యపాలెం గ్రామం చివర కేడీపేట రోడ్డు వద్ద నంబరు ప్లేట్ లేని హొండా షైన్ బైక్‌పై వస్తున్న వ్యక్తిని పోలీసులు అడ్డుకున్నారు. తనిఖీలో 10 కేజీల గంజాయి,ఒక బైక్, ఒక వివో మొబైల్ ఫోన్ దొరికాయని,అరెస్టయిన వ్యక్తి మహారాష్ట్ర రాష్ట్రం సోలాపూర్ జిల్లాకు చెందిన ఆకాశ్ బౌరావ్ గోరే (26) నిందుతుడు గంజాయి అల్లూరి సీతారామరాజు జిల్లా మారుమూల ప్రాంతాల నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి, సోలాపూర్‌లో ప్యాకెట్లుగా మార్చి, ఒక్కొక్క ప్యాకెట్ రూ.5 వేల నుండి రూ.8 వేల వరకు విక్రయిస్తున్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. అక్రమ రవాణాదారుడిని న్యాయస్థానం ముందు హాజరుపర్చి 14 రోజుల రిమాండ్‌కు పంపారు.గంజాయి కొనుగోలు, విక్రయం, రవాణాపై ఎన్డీపిఎస్ చట్టం కింద కఠిన శిక్షలతోపాటు పీడీ యాక్ట్ అమలు చేస్తామని డిఎస్పి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఎటువంటి వారికైనా ఒక్క అవకాశం కూడా ఇవ్వమని స్పష్టం చేశారు.ఈ స్వాధీనంతో జిల్లా సరిహద్దుల్లో గంజాయి రవాణా మార్గాలపై పోలీసులు మరింత నిఘా ఉంచారు.

## బలహీనంగా గోవాడ వంతెన



**చోడవరం, పతాకం న్యూస్:** మూడు జిల్లాల ప్రజలు నిత్యం ప్రయాణించే బీఎన్ రోడ్డులో శారదా నదిపై గోవాడ వద్ద వున్న వంతెన ప్రమాదకర స్థితిలో వుంది. వంతెన దిగువ భాగం చాలా వరకు కోతకు గురైంది. వంతెన పైభాగంలో పిల్లర్ల మధ్య ఖాళీలు ఏర్పడి క్రమేపీ విస్తరిస్తున్నాయి. వంతెన పైభాగంలో నిర్వహణ లేకపోవడంతో ఇరువైపులా మట్టి పేరుకుపోయి, పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగిపోయాయి. మొక్కల వేర్లు వంతెన గోడల్లోకి చొచ్చుకుపోయి కట్టడం బలహీనంగా మారడానికి కారణమవుతున్నాయి. ఇక వంతెన పైభాగంలో జాయింట్ల మధ్య ఏర్పడిన ఖాళీల కారణంగా కన్నాలు పెద్దవి అవుతున్నాయి. దీంతో వంతెన మీదుగా వాహనాలు వెళుతున్నప్పుడు ఈ జాయింట్ల వద్ద పెద్ద పెద్ద శబ్దాలు వస్తున్నాయి. భారీ వాహనాలు వెళ్లినప్పుడు భూమి కంపించినట్టుగా ప్రకంపనలు వస్తున్నాయి. వంతెన బలహీనంగా మారడంతో ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందోనని ఈ మార్గంలో నిత్యంరాకపోకలు సాగించే వారు ఆందోళన చెందుతున్నారు. శారదా నదిపై గోవాడ వద్ద 1960వ సంవత్సరంలో నిర్మించిన ఈ వంతెన దాదాపు శిథిలావస్థకు చేరింది. ఏజెన్సీలోని పాడేరు, హకుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు, జి.మాడుగుల మండలాల ప్రజలు మైదాన ప్రాంతంలోని విశాఖపట్నం, అనకాపల్లికి... ఇటు మైదాన ప్రాంత ప్రజలు పాడేరు వైపు వెళ్లడానికి గోవాడ వంతెన మీదుగా ప్రయాణించాలి. ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వున్న అన్ని వంతెనల స్థితిగతులపై సర్వే చేయించింది. బలహీనంగా ఉన్న వంతెనల జాబితాలో గోవాడ వంతెన కూడా వుంది. ఈ వంతెనకు అత్యవసరంగా మరమ్మతులు చేయాలని ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో అధికారులు పేర్కొన్నారు. చోడవరం నుంచి నర్సీపట్నం, మాడుగుల వెళ్లే మార్గాల్లో ఎక్కడైనా వంతెనలు కూలిపోతే వాహనాలు వెళ్లేందుకు ప్రత్నామ్యాయ మార్గాలు ఉన్నాయి. కానీ గోవాడ వంతెనకు ఏదైనా అయితే మరో మార్గం లేదు. గతంలో బొడ్డేరు నదిపై కూలిపోయిన చిన్నపాటి వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మించడానికి ఐదేళ్లు పట్టింది. చోడవరం నియోజకవర్గం పరిధిలోని బీఎన్ రోడ్డులో ఇప్పటికే వడ్డాది వద్ద పెద్దేరు నదిపై ఉన్న వంతెన, విజయరామరాజుపేట వద్ద తాచేరు గెడ్డపై వున్న వంతెన కూలిపోయిన విషయం తెలిసింది. ఈ రెండుచోట్ల ఇంతవరకు శాశ్వత వంతెనల నిర్మాణం చేపట్టలేదు వడ్డాది వద్ద కాజ్‌వేపై సీసీ రోడ్డు వేశారు. కానీ నదిలో వరద ఉధృతి పెరిగితే కాజ్‌వేకు ఇరువైపులా సిమెంట్ కాంక్రీట్ ధ్వంసమై, వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతున్నది. దీంతో లారీలు, బస్సుల రాకపోకలు నిలిచిపోతున్నాయి.

## స్థానిక ఎన్నికలకు జనసైనికులు సిద్ధం కావాలి: సూర్యచంద్ర




**నర్సీపట్నం, పతాకం న్యూస్ :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు జనసేన పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధమవ్వాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల ముఖ్య నాయకులు, మున్సిపల్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ "స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులంతా కార్యాచరణ ప్రారంభించాలి. జనసేన సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. జనసేనకు కేటాయించే స్థానాలన్నీ గెలుచుకోవాలన్న పట్టుదలతో అందరూ కృషి చేయాలి" అన్నారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరిస్తూ, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే పార్టీ అభ్యున్నతి సాధ్యమవుతుందని తెలిపారు. "స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి పవన్ కళ్యాణ్ గారికి విజయ కానుక ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నర్సీపట్నం సీనియర్ నాయకులు మరియు పిఏసిఎస్ డైరెక్టర్ రేగుబళ్ల శివ, మోపాడ సత్యప్రసాద్, వాసం వెంకటేష్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు
# అరెస్ట్ తప్పదా?



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** వైసీసీ కీలక నాయకుడు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పలాసలోని అప్పలరాజు నివాసంలో ఆయనకు నోటీసులు అందించారు పోలీసులు. మరి ఇంతకీ ఆయనకు నోటీసులు ఎందుకు ఇచ్చారు.. అసలు ఆయన ఏం చేశారు.. పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. వైసీపీ ప్రభుత్వ హయాంలో నాడు విపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడిపై అప్పటి మంత్రి సీదిరి అప్పలరాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో అప్పలరాజుపై టీడీపీ కార్యకర్త బూర్ల విజయకృష్ణం రాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబుపై అప్పలరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ 2024లోనే పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీసులు.. సీదిరి అప్పలరాజుకు నోటీసులు ఇచ్చారు. నోటీసులకు స్పందించిన అప్పలరాజు.. పోలీసుల విచారణకు హాజరయ్యారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ను పోలీసులు విచారిస్తున్నారు. మరి ఈ కేసులో అప్పలరాజును విచారించి వదిలేస్తారా? లేక అరెస్ట్ చేస్తారా? అనేది ఆసక్తికరంగా మారింది.

## పంచకర్ల చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**పరవాడ, పతాకం న్యూస్:** గ్రేటర్ విశాఖ, 79వ వార్డు లంకెలపాలెం గొల్లపేటకు చెందిన బంధం శ్రీలక్ష్మికి, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదుగా శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ అందించారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డు జనసేన నాయకులు సుందరపు శ్రీనివాస్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గొల్లపేట నాయకులు జోగా అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు బొద్ధపు శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో మాధవ్‌కు ఘన స్వాగతం



**నాతవరం, పతాకం న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొట్టమొదటిసారిగా నాతవరం మండలానికి విచ్చేసిన పీ.వీ.ఎన్. మాధవ్‌ను మండల అధ్యక్షుడు సబ్బి కుమారస్వామి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ౹ గ్రామస్థాయిలో కూటమి నాయకులతో సమన్వయంగా పని చేస్తూ, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో నిత్యం మమేకమై పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ, డాక్టర్ సత్యనారాయణ, బోలెం శివ, నర్సీపట్నం పట్టణ కన్వీనర్ బోలెం దొర, రూరల్ కన్వీనర్ శ్రీనివాస్, గవిరెడ్డి త్రినాథ్, లాలం వెంకటరమణ, కుదిరెడ్డి శివాజీ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప ఖజానా దొంగలపై కొరడా
### సీతమ్మధార సబ్ ట్రెజరీలో కుంభకోణంపై చర్యలు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** సీతమ్మధారలోని డివిజనల్ సబ్ ట్రెజరీలో పింఛన్‌దారుల పేరిట సొమ్ములు స్వాహా చేసిన ఉద్యోగులపై ప్రభుత్వం ఎట్టకేలకు చర్యలకు ఉపక్రమించింది. అందుకు బాధ్యులైన 11 మంది సీనియర్ అకౌంటెంట్లకు చార్జిమెమోలు జారీ చేయాలని ఖజానా శాఖ విశాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశించింది. ఈ మేరకు పది రోజుల క్రితం వారందరికీ డీడీ చార్జిమెమోలు ఇచ్చారు. నగరంలో వేలాది మంది రిటైర్డు ఉద్యోగులకు ప్రతినెలా సీతమ్మధార డివిజనల్ సబ్ ట్రెజరీ నుంచి పింఛన్లు బట్వాడా చేస్తుంటారు. ఏడాదికి ఒకసారి ప్రతి పింఛన్‌దారుడు లైఫ్ సర్టిఫికెట్‌ను ట్రెజరీకి అందజేయాలి. అదేవిధంగా ఎవరైనా చనిపోయినట్టయితే కుటుంబ సభ్యులు డెత్ సర్టిఫికెట్ సమర్పించాలి. 2011 సంవత్సరం వరకూ సర్టిఫికెట్లు మాన్యువల్‌గా తీసుకుని అప్‌లోడ్ చేసే విధానం ఉండేది. ఈ నేపథ్యంలో పింఛన్‌దారుడు చనిపోయినట్టు కుటుంబ సభ్యులు డెత్ సర్టిఫికెట్ ఇచ్చినా సబ్ ట్రెజరీ సిబ్బంది దానిని అప్‌లోడ్ చేయకుండా ఆ మొత్తం ప్రతి నెలా వేరొక బ్యాంకు అకౌంట్‌లో జమ చేసి డ్రా చేసుకునేవారు. మరికొంతమంది విషయంలో పింఛన్‌దారుడు చనిపోయినట్టు సర్టిఫికెట్ తీసుకువచ్చిన కుటుంబ సభ్యులతో ట్రెజరీ ఉద్యోగులు కుమ్మక్కై వచ్చిన పింఛన్ చెరిసగం పంచుకున్నారు. ఇలా 2011 నుంచి 2017 వరకూ సుమారు రూ.ఆరు కోట్ల వరకు స్వాహా జరిగింది. సొమ్ములు పక్కదారిపట్టినట్టు 2018లో వెలుగులోకి రావడంతో అప్పట్లో కొందరు ఉద్యోగులను సస్పెండ్ చేయగా, ఇద్దరు, ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వెంకటనరసింగరావు అనే ఉద్యోగి నుంచి సుమారు రూ.95 లక్షలు రికవరీ చేశారు. ఈ కుంభకోణంపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ చేపట్టింది. సుదీర్ఘంగా విచారించి 2021లో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అప్పటి నుంచి పలుమార్లు విజిలెన్స్ అధికారులు వార్షిక నివేదికలలో ట్రెజరీ కుంభకోణం విషయాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. చివరకు ఈ ఏడాది ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖను ఆదేశించింది. దీంతో 2011 నుంచి 2017 వరకు జరిగిన పింఛన్ సొమ్ముల స్వాహాకు సంబంధించి అప్పట్లో సీతమ్మధార డివిజనల్ సబ్‌ట్రెజరీలో పనిచేసి ప్రస్తుతం సీనియర్ అకౌంటెంట్లుగా ఉన్న 11 మందిపై చర్యలు తీసుకోవాలని విశాఖలోని ఖజానా కార్యాలయం డీడీని ఖజానా రాష్ట్ర డైరెక్టర్ ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతం జిల్లా కార్యాలయంతోపాటు అనకాపల్లి జిల్లాలో పనిచేస్తున్న 11 మందికి ఆయన చార్జిమెమోలు జారీచేశారు. పింఛన్ల సొమ్ము స్వాహాకు సంబంధించిన వ్యవహారంలో ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. చార్జిమెమోలు అందుకున్న వారిలో చినఅప్పలరాజు, శ్రావ్య గోపాల్, హైమా, పైడిరాజు, అశోక్, రాజు ప్రకాశ్, బేబీ చైతన్య, తదితరులు ఉన్నారు. వీరిలో కొందరు కొంత సమయం కావాలని డీడీని కోరారు.

## బీసీ రోడ్డుకు మహర్దశ: ఎమ్మెల్యే పల్లా



**గాజువాక, పతాకం న్యూస్:** అభివృద్ధిని ప్రజలు స్వాగతించాలని గాజువాక ఎమ్మెల్యే,తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కోరారు.భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టే ప్రతి కార్యక్రమం చరిత్రలో నిలిచేలా ఉండాలని పేర్కొన్నారు.గాజువాక కాకతీయ కూడలి నుంచి పెదగంట్యాడ గాంధీ విగ్రహం కూడలి వరకు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.15 కోట్లతో చేపట్టే విస్తరణ పనులకు పెదగంట్యాడ జంక్షన్ లో శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎలాంటి అభివృద్ధికి నోచని ఈ రహదారి విస్తరణ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని చెప్పారు.విస్తరణ పనుల వలన రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి చిన్న చిన్న వ్యాపారులకు కాస్త ఇబ్బంది కలిగినా అది అందరి మంచికోసం చేస్తున్నట్టుగా భావించాలని కోరారు.కాకతీయ కూడలి నుంచి జింక్ గేట్ వరకు,పెదగంట్యాడ గాంధీ కూడలి నుంచి గంగవరం,అదే విధంగా గంగవరం పోర్టు నుంచి పాత కర్నవానిపాలెం వై జంక్షన్ వరకు ఉన్న రోడ్లను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు.అభివృద్ధి సంక్షేమం ఈ రెండింటినీ సమపాళ్లలో చూస్తూ ముందుకు వెళుతున్నామని అన్నారు.అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై మాట్లాడుతూ ప్రజల అభిప్రాయమే తన అభిప్రాయంగా పేర్కొన్నారు.ఇక్కడి ప్రజల ఇబ్బందిని తాను ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు.కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు,డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు,కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు,తిప్పల వంశీరెడ్డి,గంధం శ్రీనివాస్,పల్లా శ్రీనివాస్,ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్,బీజేపీ నేత కరణంరెడ్డి నరసింగరావు,పులి రమణారెడ్డి,బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు,మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఇండేసమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం



**పరవాడ, పతాకం న్యూస్:** పరవాడ మండలం, సోమునాయుడుపాలెం గ్రామంలో ఇండేసమ్మ అమ్మవారు పండుగ మహొత్సవం శనివారం కన్నుల పండుగ జరిగింది. ఈ పండుగ మహొత్సవంలో ముఖ్య అతిథిగా వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు) పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బండారు అప్పల నాయుడు (మాజీ -వార్డ్ మెంబర్), జానపాల రాము, సిరిపురపు అప్పలనాయుడు, రాజానశ్రీను, సిరపురపు కాంతమ్మ, లక్ష్మి, అనిల్, శ్రీను రెడ్డి హరి, సిరపురపు రమణ, బండారు సన్నిబాబు, పెదబాబు, సిరపురపు ప్రియాంక నాయుడు, గ్రామ ప్రజలు అందరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## బీహార్‌కు తుపాకుల ప్రభుత్వం అక్కర్లేదు : మోడీ



**బీహార్:** బీహార్‌కు తుపాకుల ప్రభుత్వం అక్కర్లేదు అని మహాగట్బంధన్‌ను ఉద్దేశించి ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. బీహార్ రెండో దశ ఎన్నికలకు ముందు ప్రముఖ నేతలందరూ ఆ రాష్ట్రంలో వాలిపోయి హెూరాహెూరీగా ప్రచారం సాగిస్తున్నారు. మహాగట్బంధన్‌కు మద్దతుగా శనివారం కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్‌డిఎ కూటమికి మద్దతుగా ప్రధాని మోడీ సీతామర్హిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'మాకు కట్టా (తుపాకుల) ప్రభుత్వం వద్దు ఎన్‌డిఎ ప్రభుత్వమే మరోసారి కావాలని బీహార్ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మొదటి దశ ఓటింగ్‌లో ఓటర్లు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఓటింగ్ సరళిని చూసి జంగిల్ రాజ్‌కి 65 వోల్ట్ షాక్ కొట్టినట్లైంది అని మోడీ చురకలంటించారు.

## ఆటోలు, బైక్ దొంగతనాల ముఠా అరెస్ట్



**కాకినాడ, పతాకం న్యూస్:** కాకినాడ జిల్లా పోలీసులు ఆటోలు, మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడిన ముఠాను అదుపులోకి తీసుకుని 60 లక్షల విలువైన వాహనాలను రికవరీ చేశారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ శనివారం తన కార్యాలయంలో పత్రికా సమావేశంలో వెల్లడించారు. జిల్లాలోని కాకినాడతో పాటు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, అనకాపల్లి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చోటుచేసుకున్న 40 వాహన దొంగతనాల కేసుల్లో 48 లక్షల విలువైన 18 ఆటోలు, 12 లక్షల విలువైన 22 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులను చేధించడంలో ముఖ్యపాత్ర వహించిన కాకినాడ డిఎస్పి పాటిల్ దేవరాజ్ మనీష్ ఇన్‌స్పెక్టర్ వి.కృష్ణ, పిఠాపురం సీఐ జి శ్రీనివాస్, క్రైమ్ ఎస్ఐ బి వినయ్ ప్రతాప్, టౌన్ ఎస్ఐ వి మణికుమార్ వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## అన్న ప్రసాదం వితరణ



**గాజువాక, పతాకం న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. కార్తీకమాసం మూడవ శనివారం సందర్భంగా ముఖ్య అతిథుల చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అడపాల నరసింహాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి ఆకాశ దీప అలంకరణ సప్త హారతులు వేద పండితులచే నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పోషకులు, ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## కాకినాడలో ఘోర రోడ్డు ప్రమాదం.. పెళ్లి కారు బీభత్సం.. ముగ్గురి మృత్తి



**కాకినాడ, పతాకం న్యూస్:** ఏపీలోని కాకినాడ జిల్లాలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కిర్లంపూడి మండలం సోమవారం గ్రామం వద్ద వేగంగా వెళుతున్న ఓ పెళ్లి కారు అదుపుతప్పి బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారు. వివరాల్లోకి వెళితే.. అన్నవరంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి జగ్గంపేట వైపు వెళుతున్న కారు సోమవారం గ్రామం వద్దకు రాగానే ముందు టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో కారుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో, రోడ్డు పక్కన బస్సు కోసం వేచి ఉన్న విద్యార్థులు, ఇతర ప్రయాణికులపైకి కారు దూసుకెళ్లింది. అలాగే అక్కడే ఉన్న రెండు ద్విచక్ర వాహనాలను, ఓ రిక్షాను కూడా బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా హాహాకారాలు మిన్నుముట్టాయి.ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రమాద స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

## కూటమి ప్రభుత్వంలో ముస్లింల సంక్షేమానికి పెద్ద పీట: షరీఫ్




**చోడవరం, పతాకం న్యూస్ :** కూటమి ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ అన్నారు.ఉమ్మడి విశాఖ జిల్లా నూర్ భాషా ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజాంలో నూతనంగా నిర్మించిన మజీద్ ఏ జుబైర్ ను ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజుతో కలిసి ప్రారంభించారు.ఎన్నికలలో ముస్లింలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.షాది ఖానాలు, మసీదులకు, మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం స్థలాలు, నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ముస్లింల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. రాజాం లో నిర్మించిన మసీదు నిర్వహణకు రూ.లక్ష తన సొంత నిధులను ఇస్తానని ప్రకటించారు.ముస్లిం సోదరుల పిల్లలకు ఉన్నత విద్య అందించాలన్నారు. విద్యతోనే కుటుంబాలు బాగుపడతాయి అన్నారు.తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.ముఖ్యంగా మహిళలు విద్యపై సృష్టి సారించాలి అన్నారు. స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ముస్లిం సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి అన్నారు. చింతూరు కి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ ఖాన్ మసీదు నిర్వహణకు రూ.లక్ష ప్రకటించారు. మిందికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త షేక్ సలీం ప్రతినెల మసీదు నిర్వహణకు రూ.10 వేలు అందిస్తానని ప్రకటించారు.రాష్ట్ర ముస్లిం మత పెద్దలు షేక్ ఇస్మాయిల్, షేక్ సుభాన్,షేక్ ఇబ్రహీం, షేక్ ఖాన్ సాహెబ్, షేక్ బాబ్జి,షేక్ ఇబ్రహీం, షేక్ బాబర్,స్థానిక ముస్లిం మత పెద్దలు నియోజవర్గ టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అన్సర్ వలీ, షేక్ సత్తార్, డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో
## చేయి తడిపితేనే రిజిస్ట్రేషన్లు?



**విజయనగరం, పతాకం న్యూస్:** ఇటీవల అవినీతి నిరోధక శాఖ అధికారులు ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై దాడులు చేశారు. ఇందులో జిల్లాలోని భోగాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కూడా ఉండడంతో కలకలం రేగింది. జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. అయితే, దాదాపు అన్ని కార్యాలయాల్లో కూడా అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సాయంత్రం 6 దాటిన తరువాత డాక్యుమెంట్ రైటర్లు, దళారులు రంగప్రవేశం చేసి తమ పని కానిచ్చేస్తుంటారని ఆరోపణలు ఉన్నాయి. చేయి తడిపితే చాలు అన్ని రకాల రిజిస్ట్రేషన్లు జరిగిపోతాయనే విమర్శలు ఉన్నాయి. కొన్ని కార్యాలయాల్లో అనధికార వ్యక్తులదే హవా. సిబ్బంది మాదిరిగా వ్యవహరిస్తుంటారు. క్రయ విక్రయదారులకు కార్యాలయంలోకి రాకుండా కట్టడి చేస్తుంటారు. కానీ, కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు ఇట్టే ప్రవేశిస్తుంటారు. ఎంచక్కా రిజిస్ట్రేషన్లు చేయిస్తుంటారు. తనిఖీల సమయంలో వీరు జాగ్రత్తపడడం, తరువాత తమ పని మొదలు పెట్టడం షరా మూమ్మూలుగానే కొనసాగుతుంది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. కోట్లాది రూపాయలను కలెక్షన్ల రూపంలో కొల్లగొడుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలోనే ఫ్రీహెూల్డ్ భూములు చేతులు మారినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో రెవెన్యూతో పాటు రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు, సిబ్బంది పాత్ర ఉంది. ముఖ్యంగా విశాఖ జిల్లా సరిహద్దు మండలాలైన ఎస్.కోట, కొత్తవలస భూములపై కొందరు కన్నేశారు. ఈ మండలాల్లో భూముల ధరలు భారీగా ఉన్నాయి. భోగాపురంలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నిర్మాణం నేపథ్యంలో అక్కడి భూముల ధరలు భారీగా పెరిగాయి. ఫ్రీహెూల్డ్ భూములకు సంబంధించి గత ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని ముందే తెలుసుకున్న అప్పటి కొంతమంది కొంతమంది నేతలు ఎక్కడికక్కడే డీపట్టాదారులతో ముందస్తు ఒప్పందాలు చేసుకున్నారు. ఎకరా రూ.2కోట్లు ధర ఉన్న చోట రూ.25 లక్షలు అందించి ఒప్పంద పత్రం రాయించుకున్నారు. జిల్లాలో అత్యధికంగా ఎస్.కోటలో 98.32 ఎకరాలు, భోగాపురంలో 41 ఎకరాలు, గజపతినగరంలో 39.99 ఎకరాలు, విజయనగరంలో 10.38 ఎకరాల ఫ్రీహెూల్డ్ భూములు రిజిస్ట్రేషన్ అయినట్టు సమాచారం. ఏసీబీ ఏకకాలంలో దాడులు నిర్వహించిన నేపథ్యంలో ఇకనైనా కార్యాలయాల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు, వసూలు దందా నియంత్రణలోకి వస్తుందో? లేదో? చూడాలి.

## 'సొవ్వ పంచాయితీ' గ్రామీణ అభివృద్ధికి సహకరించండి



**డుంబ్రిగూడ పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు స్పందన కార్యక్రమంలో స్థానిక ప్రజలు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని సొవ్వ పంచాయతీ పరిధిలోని కమలబంధ, సాగిరివలస రహదారి నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని, కొరంజిగుడ మోడల్ స్కూల్‌కు అదనపు పాఠశాల భవనం నిర్మాణం చేయాలని అభ్యర్థించారు. అలాగే, దేముడువలస గ్రామానికి చెక్ డ్యాం నిర్మాణం, కమలబంధ, కొత్రగొంది, బెడ్డగుడ, కొరంజిగుడ, పనసవలస, కరకవలస గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థలు, ఇంటర్నల్ సీసీ రోడ్లు నిర్మాణానికి కూడా వెంటనే చర్యలు పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండొాయి అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ పొట్టంగి రాంప్రసాద్, వంతాల గురు నాయుడు ప్రధానంగా పాల్గొని, ఈ అంశాలను జిల్లా కలెక్టర్ ను లిఖితపూర్వకంగా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల లోపం ప్రజల జీవనాన్ని కష్టతరం చేస్తోందని, ఈ ప్రాజెక్టుల అమలుతో రైతులు, విద్యార్థులు, స్థానికులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని వారు చెప్పారు.జిల్లా కలెక్టర్ ఈ వినతులను స్వీకరించి, సంబంధిత అధికారుల సమీక్షలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాడేరు మండలం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నందున, ఇలాంటి అభివృద్ధి ప్రాజెక్టులు గిరిజనుల సంక్షేమానికి కీలకమని అధికారులు తెలిపారు.

## నల్లజెండాలతో నిర్వాసితుల నిరసన



**విజయనగరం, పతాకం న్యూస్:** ఎస్.కోట మండలంలోని బొడ్డవర వద్ద 141రోజులుగా జిందాల్ నుంచి తమ భూములు ఇప్పించాలని శాంతి యుతంగా ఆందోళనచేస్తున్న నిర్వాసితులు రెవెన్యూ అధి కారులతీరుపై నల్లజెండాలతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడు తూ న్యాయపరమైన కోర్కెలు తీర్చాలని నాలుగునెలలుగా నిరసన తెలి యజేస్తున్నామని తెలిపారు. 18 ఏళ్లుగా తమను పట్టించుకోని జిందాల్ యాజమాన్యం కోసం రైతులతో పెదఖండేపల్లిలో రహస్య సమావేశాలు నిర్వహించి మభ్యపెట్టే విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు.

## శివాజీ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ బొండా జగన్



**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి వడ్లపూడి శివాజీ నగర్ లో శనివారం కార్పొరేటర్ బొండా జగన్ విస్తృతంగా పర్యటించారు. డ్రైన్లు నిర్మించాలని, వీధి దీపాలు మరియు మంచినీటి సమస్యలను పరిష్కరించాలని ఆ ప్రాంతవాసులు వినతిపత్రం సమర్పించగా వార్డు పర్యటనలో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) పరిశీలించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిధి జగన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అపార్ట్మెంట్ల నిర్మాణాలు ఎక్కువగా జరిగాయన్నారు. అపార్ట్మెంట్లు నిర్మించిన బిల్డర్ లు వ్యాపారం చేసుకుని మంచినీటి సదుపాయం, సరైన డ్రైనేజ్ నిర్మాణం చెయ్యలేదన్నారు. ఇప్పుడు అపార్ట్మెంట్ లో ఫ్లాట్లు కొనుక్కున్నవారు వినియోగిస్తున్న వాడకం నీరు పోవుటకు సరైన డ్రైన్ లేక ఆ మురుగు నీరు ఈ అపార్ట్మెంట్ లకు ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో చేరి నిలవ ఉండటం వలన దోమలు మరియు దుర్వాసనతో ప్రజలు నరకయాతన పడుతున్నారని వీధి దీపాలు లేక ఆ ప్రాంతం చీకటిగా ఉందని వారి పరిస్థితిని చూసి సంబంధిత అధికారులను పిలిపించి తక్షణమే ఎస్టిమేషన్ వేయించి పని ప్రారంభం అయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, బొండా శ్రీను, ఏఈ మహాలక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ వల్ల వైద్య విద్య పేద విద్యార్థులకు దూరం: అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**అరకులోయ, పతాకం న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ, వైఎస్ఆర్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమ కార్యక్రమం చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి , వైసీపీ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మండల కేంద్రంలోని పెదలబుడు గ్రామ పంచాయతీలో పెదలబుడు,గరడగూడ గ్రామాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య,మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి,టౌన్షిప్ ఎంపీటీసీ దురియా ఆనంద్ కుమార్,సూపర్ ఎంపీపీ నరసింహమూర్తి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్,మడగడ సూపర్ సర్పంచ్ బాలరాజు, వైసీపీ సీనియర్ నాయకులు కమ్మిడి అశోక్, విజయ్ పాంగి,కొర్ర అర్జున్ రావు, బారికి కామేశ్వరరావు, బోయి మహదేవ్,నాగేష్ ,బోయి కిరణ్ కుమార్,రామ్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్ట్ సమయంలో లిఖితపూర్వకంగా కారణాలు తెలపాల్సిందే: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** పోలీసులు ఆరెస్టు చేసే సమయంలో దానికిగల కారణాలను తప్పనిసరిగా లిఖితపూర్వకంగా తెలపాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. గురువారం దీనికి సంబందించిన తీర్పును ధర్మాసనం వెలువరించింది. అరెస్ట్‌కు గల కారణాలను అరెస్టు చేసిన వ్యక్తికి తనకి అర్థం అయ్యే భాషలో లిఖితపూర్వకంగా ఇవ్వకుండా అదుపులోకి తీసుకోవడం, రిమాండ్‌కు పంపడం చట్ట విరుద్ధమని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది.. " అరెస్టు చేసిన వ్యక్తికి అర్థంకాని భాషలో తెలపటం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 22 ప్రకారం వ్యతిరేకం, అర్థం కాని భాషలో తెల్పడం రాజ్యాంగ రక్షణను భ్రాంతిగా మారుస్తుందని, అలాగే ఆర్టికల్ 21, 22 ప్రకారం వ్యక్తిగత స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని " కోర్టు వ్యాఖ్యానించింది. దీని వల్ల దర్యాప్తు సంస్థలకు ఉపయోగం జరుగుతుందని తెలిపింది. ముంబయిలో గత సంవత్సరం శివసేన ( షిండే గ్రూపు ) నాయకుడు రాజేష్ షా కొడుకు మిహిర్ షా మద్యం సేవించి బిఎండబ్ల్యూ కారుతో మహిళను ఢకొట్టారు. దీంతో ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. ఈ కేసులో ముంబాయి కోర్టు నిందితుడైన పిటీషనర్ అరెస్ట్‌లో విధానపరమైన లోపాలను గుర్తించింది. పోలీసులు ఆరెస్టుకు సంబంధించిన నిబంధనలను పాటించలేదని, రాజకీయ నాయకుడి కొడుకు కావడంతో ఉద్దేశపూర్వంగా చేయలేదా అనే అనుమానాలను వ్యక్తం చేసింది. నేర తీవ్రత , కస్టడీ నుండి పిటీషనర్ తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని భావించి కోర్టు దాన్ని అక్రమ అరెస్టుగా ప్రకటించడానికి నిరాకరించింది. అనంతరం పిటీషనర్ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ మాసి%ఎ%తో కూడిన ధర్మాసనం అరెస్టుకు గల కారణాలను అరెస్టయిన వ్యక్తికి తెలపటం ఆర్టికల్ 22(1) ప్రకారం ప్రాథమిక హక్కు అని, ఆర్టికల్ 21 వ్యక్తి స్వేచ్ఛకు హామీనిస్తుందని స్పష్టం చేసింది. అరెస్టు అయిన వ్యక్తి బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవడానికి, న్యాయ సలహా తీసుకోవడానికి వీలు కల్పిస్తూ తీర్పు వెల్లడించింది.

# కేబుల్ దొంగలను అరెస్ట్ చేయండి



**అనంతపురం, పతాకం న్యూస్:** యల్లనూరు మండలంలోని వెన్నపూసపల్లిలో పది రోజుల్లోనే సుమారు 30 మంది రైతులకు చెందిన పొలాల్లోని కేబుల్ చోరీ అయిందని, ఆ దొంగలను అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ బోగాతి ప్రతాప్‌రెడ్డి, బాధిత రైతులు ఎస్ఐ రామాంజనేయ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ.. ఒక్కొక్క బోరు నుంచి సుమారు 50 మీటర్ల వరకు వైర్ చోరీ అయిందని, మీటర్ వైరు ధర సుమారు 300 ఉందని వాపోయారు. అంతేకాకుండా లోపల నుంచి వైర్ లాగడంతో తిరిగి మోటార్‌కు వైరు మార్చుకోవడానికి మోటార్‌ను బయటకు తీయాల్సిన వస్తోందని, దీనికి అదనంగా రూ. 5వేలు ఖర్చు అవుతోందని అన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక తోటలో ఇలా చోరీలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కాలినడకన తిరుపతిలోని మామండూరు అడవుల్లో తిరిగిన పవన్



**తిరుపతి, పతాకం న్యూస్:** ఏపీ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. శనివారం నాడు తిరుపతి జిల్లాలోని మామండూరు అటవీ ప్రాంతాన్ని ఆయన సందర్శించి, అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. అటవీ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన నేరుగా అడవిలోకి వెళ్లి పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ అటవీ మార్గంలో నాలుగు కిలోమీటర్లకు పైగా ప్రయాణించారు. అనంతరం వాహనం దిగి దాదాపు రెండు కిలోమీటర్ల మేర కాలినడకన అడవి లోపలికి వెళ్లారు. దారి పొడవునా ప్రతి చెట్టును, మొక్కను ఆసక్తిగా గమనిస్తూ అటవీ శాఖ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురుతో పాటు కేవలం శేషాచలం అడవుల్లో మాత్రమే కనిపించే అరుదైన వృక్ష జాతుల గురించి ఆరా తీశారు. అనంతరం నేపిరయర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్ద ఉన్న వాచ్ టవర్ ఎక్కి మొత్తం అటవీ ప్రాంతాన్ని వీక్షించారు. వెలిగొండ, శేషాచలం అటవీ సరిహద్దులు, స్వర్ణముఖి నది ఉద్భవించే ప్రాంతం వంటి భౌగోళిక అంశాలపై అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పర్యటనలో భాగంగా గుంటి మడుగు వాగు వద్ద కాసేపు కూర్చుని, అక్కడి ప్రశాంత వాతావరణాన్ని, పరిసరాలను తిలకించారు. వాగుకు ఇరువైపులా ఉన్న చెట్ల రకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న ఎర్రచందనం స్మగ్లింగ్‌పై మంత్రి దృష్టి సారించారు. స్మగ్లింగ్‌ను అరికట్టడానికి చేపడుతున్న చర్యలు, టాస్క్‌ఫోర్స్ పనితీరు, అటవీ సిబ్బంది నిర్వహిస్తున్న కూంబింగ్ ఆపరేషన్ల గురించి అధికారులతో సమీక్షించారు.

# జీఎస్టీ సంస్కరణ వల్ల తగ్గిన ఆదాయం.. ఆదాయ పెంపుకోసం ప్రభుత్వ కసరత్తులు




**అమరావతి, పతాకం న్యూస్:** జిఎస్‌టి సంస్కరణల వల్ల ఆదాయం తగ్గడంపై ఆర్థికశాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ పరిస్థితిని ఎలా అధిగమించాలన్న కోణంలో అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. గతంలో ఆదాయం పెంపుకోసం డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్, కొంతమంది నిపుణులు ఇచ్చిన సూచనలను ఇప్పుడు తెరపైకి తీసుకువస్తున్నారు. ఈ సూచనలు అమలు చేస్తే ప్రజలపై ఎంతో కొంత భారం తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అక్టోబర్ నెలకు సంబంధించిన గణాంకాల మేరకు గతఏడాది కన్నా 325 కోట్లు జిఎస్‌టి తగ్గినట్లు తేలడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. అలాగే సెప్టెంబర్‌కన్నా కూడా అక్టోబర్‌లో 163 కోట్లు తగ్గినట్లు తేలింది. వాస్తవానికి జిఎస్‌టి-2 ప్రకటించిన వెంటనే కనీసం ఎనిమిది వేల కోట్లు తగ్గుదల ఉంటుందని ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేయడం తెలిసిందే. అందుకే ఈ నష్టాన్ని భర్తీ చేసుకునేరదుకు కొన్ని ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసింది. గతంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ కూడా ఆదాయం పెంపుకోసం కొన్ని ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుంచింది. ఇప్పుడు ఆ ప్రతిపాదనలనే ప్రభుత్వం తెరపైకి తీసుకువస్తోంది. గత కలెక్టర్ల సదస్సులో కూడా జిఎస్‌టి నష్టాలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయగా, ఇప్పుడు ఆ ఆదేశాలను కఠినంగా అమలు చేయాలని మరోసారి స్పష్టం చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. పెండింగ్ బకాయిలను ముక్కుపిండి వసూలు చేయడం, ఎగవేత దారులపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేసి కేసులు పెట్టడం, చిరు వ్యాపారులు కూడా తప్పనిసరిగా పన్నులు చెల్లించేలా చూసేందుకు తప్పనిసరి రిజిస్ట్రేషన్లు అమలు చేయడం వంటి చర్యలను తప్పనిసరిగా అమలు చేయనున్నారని సమాచారం.

ఇన్నాళ్లూ పథకాలకు ఇస్తున్న రాయితీలపైనా మరోసారి దృష్టి సారిస్తున్నారు. గతంలోనే డిఆర్‌ఐ ఇచ్చిన నివేదికను ఇప్పుడు బయటకు తీసి పథకాల స్థానంలో నగదు బదిలీ చేయాలని, అది కూడా అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలన్న నిర్ణయాన్ని త్వరలో అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. కొద్ది రోజుల క్రితం దీనిపైనా చర్చ సాగినట్లు అధికారులు చెబుతున్నారు. దీనివల్ల కొంతవరకు వ్యయం తగ్గుతుందని ఆర్థికశాఖ చెబుతోంది. ఆదాయాన్ని పెంచుకునే క్రమంలో గనుల శాఖ, మద్యం శాఖలపైనా దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. మద్యంపై కొత్తగా అదనపు వ్యాట్ విధించే అవకాశాలున్నాయని ఒక అధికారి చెప్పారు. అలాగే గనుల ద్వారా వచ్చే ఆదాయం నామమాత్రంగా ఉంటోందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. పర్యాటక రంగంలో కూడా ఫీజులను పెంచడం ద్వారా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని యోచిస్తున్నారు.

# పోలవరం ముంపుపై సీడబ్ల్యూసీ సర్వే



**హైదరాబాద్, పతాకం న్యూస్:** పోలవరం ప్రాజెక్టు ముంపు అంశంపై మరోసారి సర్వే చేయాలని పోలవరం అథారిటీ సమావేశంలో నిర్ణయించారు. 2027 మార్చినాటికి ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయంలో సమావేశం జరిగింది. దీనికి ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులూ హాజరయ్యారు. సుమారు 10 అంశాలపై సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు చేశారు. సమావేశం ప్రారంభమైన వెంటనే ప్రాజెక్టు పూర్తికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ముంపునకు సంబంధించి తెలంగాణా పరిధిలోని కిన్నెరసాని, ముర్రేడు, మణుగూరు భారజలవిద్యుత్ కేంద్రం ముంపునకు గురవుతున్నాయని తెలంగాణా సభ్యులు, తెలంగాణా ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బజ్జా అథారిటీలో ప్రస్తావించారు. అయితే తాము 41.15 మీటర్ల పరిధికే నిర్మిస్తున్నామని, ముంపు సమస్య రాదని, మరోసారి సర్వే అవసరం లేదని ఎపి అధికారులు తెలిపారు. అంతే ఎత్తులో ఉన్న చత్తీస్‌ఘర్‌కు సంయుక్త సర్వే చేస్తున్నారని, తెలంగాణాకూ చేపట్టాలని కోరారు. దీంతో ముంపుపై గతంలో సిడబ్ల్యుసి ఆధ్వర్యాన సర్వే నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో దాన్నే కొనసాగించి ముంపు సమస్యపై సమగ్ర సర్వే చేయించాలని ఛైర్మన్ అతుల్‌జైన్ తెలిపారు. అలాగే 2027 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఎపి జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాదు తెలపగా దీనికి పోలవరం అథారిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని జలశక్తిశాఖ జాయింట్ సెక్రటరీ గౌరవ్ మసలదాన్ సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించి ఇచ్చిన నిధుల్లో రూ.1077 కోట్లు మళ్లించారని, ఇలా చేస్తే ప్రాజెక్టు పనులు ఎలా పూర్తవుతాయని ఆయన ప్రశ్నించారు. వెంటనే వాటిని పోలవరం ప్రాజెక్టు ఖాతాలో జమచేయాలని ఆదేశించారు. పునరావాసానికి సంబంధించి 2024 నుండి ఇప్పటి వరకూ ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయలేదని, కనీసం టెండర్లు కూడా పిలవలేదని తెలిపారు. ఇలా చేస్తే పనులు ఎప్పటికి పూర్తవుతాయని ప్రశ్నించారు. 41.15 మీటర్ల పరిధిలో ఇంకా 23,689 మందికి పునరావాసం కల్పించాల్సి ఉందని, వెంటనే పనులు చేపట్టాలని సూచించారు. ఇలా ఆలస్యం చేసుకుంటూపోతే ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. దీంతోపాటు డయాఫ్రం వాల్ పనులను 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు. గతంలో తీసుకున్న నిర్ణయం మేరకు పిపిఎ అథారిటీ కార్యాలయాన్ని రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని గౌరవ్ సూచించారు. పోలవరం బనకచర్ల విషయాన్ని రాహుల్ బజ్జా ప్రస్తావించగా అసలు పోలవరం అథారిటీకి సంబంధంలేని అంశమని ఇక్కడ చర్చించాల్సిన అవసరం లేదని సాయిప్రసాదు తెలపగా చర్చను అక్కడితో ముగించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ తయారీకి గుంటూరు ఇరిగేషన్ అధికారులు పిలిచిన టెండర్లు రద్దయ్యాయి. ఎవరూ టెండర్లు దాఖలు చేయలకపోవడంతో ఈ ప్రొక్యూర్‌మెంట్ సైట్లో అవి ఆటోమేటిక్‌గా క్యాన్సిల్ అయ్యాయని తెలిపారు. గత నెల 31నే టెండర్ల కాలపరిమితి ముగిసిందని పేర్కొన్నారు.

# డయాబెటిస్, ఒబెసిటీ ఉంటే అమెరికా వీసా కష్టమే!




**వాషింగ్టన్:** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వలసదారులపై కఠిన నిబంధనలతో ట్రంప్ బెంబేలెత్తిస్తున్నారు. హెచ్1 బి వీసా, గ్రీన్‌కార్డులపై ఆంక్షలు పెట్టిన అమెరికా అధ్యక్షుడు తాజాగా మరో షాక్ ఇచ్చేలా మార్గదర్శకాలు జారీ చేసినట్లు సమాచారం. సమాజంలోని ప్రజల జీవనశైలి మారటంతో డయాబెటిస్, ఒబెసిటీ బారిన పడుతున్నారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇలాంటి వ్యాధులున్న వారి వీసాలను తిరస్కరించేలా కొత్త నిబంధనలను రూపొందించారు. ఈ మేరకు అమెరికా ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు యుఎస్ విదేశాంగ శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాధారణంగా అమెరికా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఆరోగ్య స్థితిని ఇమ్మిగ్రేషన్ అధికారులు పరిశీలిస్తారు. టిబి వంటి అంటువ్యాధులు ఉన్నాయో లేదో స్క్రీనింగ్ చేస్తారు. అయితే ఈ నిబంధనలను తాజాగా సవరించారు. మరిన్ని వ్యాధులను ఈ జాబితాలో చేరుస్తూ మార్గదర్శకాలు రూపొందించారు. అంటే.. ఇకపై వీసా కోసం దరఖాస్తు చేసుకున్న వలసదారుల మెడికల్ హిస్టరీపై అధికారులు మరింత నిఘా పెట్టనున్నారు. వారు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారా? వారిని అమెరికాలోకి అనుమతిస్తే ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడనుందా? అనే అంశాలను పరిగణనలోకి తీసుకుని వీసా జారీపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వనరులపై అదనపు భారం పడే అవకాశమున్న దరఖాస్తుదారులను అమెరికాలోకి రానివ్వకుండా వీసాను తిరస్కరించేలా నిబంధనలను కఠినతరం చేసినట్లు సమాచారం. అంతేకాదు.. ఒకవేళ వలసదారులు అమెరికా ప్రభుత్వ సాయం లేకుండా వైద్య చికిత్సలను సొంతంగా భరించగలరా లేదా? అన్నది కూడా నిర్ధారించుకోవాలని వీసా అధికారులను ఆదేశించారు.

ఇక, కుటుంబసభ్యుల ఆరోగ్యాన్ని కూడా పరిశీలించాలని స్పష్టం చేశారు. అయితే, ఈ వార్తలపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించలేదు. దీంతో ఈ రూల్స్ అమల్లోకి వచ్చాయా లేదా అన్న దానిపై స్పష్టత లేదు. ఇప్పటికే వలసదారులకు సంబంధించి అమెరికా యంత్రాంగం కఠిన విధానాలను అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. విదేశీ విద్యార్థులు, ఎక్స్ఛేంజీ విజిటర్ల 'డ్యూరేషన్ ఆఫ్ స్టే'పై పరిమితి విధించడం, హెచ్-1బి వీసాపై వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ తీసుకున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేశాయి.

# అందమైన పర్యాటక కేంద్రం 'అరకు'


## కార్తీకమాసం స్పెషల్ పర్యాటక ప్రాంతం

పక్రృతి సౌందర్యానికి నెలవైన అరకులోయ అందాలను వర్ణించాలంటే అక్షరం పులకిస్తుంది. మంచుదుప్పటి కప్పుకున్న గిరుల సోయగాలు, చినుకు తడికి మెరిసిపోయే పచ్చదనం, గిరిజన జీవన విధానాన్ని ప్రతిబింబించే పోడు వ్యవసాయ పద్ధతులు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రత్యేకతలు, మరెన్నో విశేషాలు. మరపురాని అనుభూతులను పంచే పర్యాటక స్వర్గధామం 'అరకులోయ' అని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. కుటుంబంతో కలిసి సంతోషంగా హాలిడేను ఆస్వాదించేందుకు దీనికి మించిన ప్రదేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరొకటి లేదనే చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధాన నగరమైన విశాఖపట్నం సందర్శనకు వచ్చే టూరిస్టులెవరైనా అరకులోయను సందర్శించ కుండా వెళ్లరు. నగర పర్యటన ముగించుకున్న తరువాత హిల్ స్టేషన్ కు పయనమయ్యేందుకు అధికశాతం టూరిస్టులు ఆసక్తి చూపుతారు. విశాఖపట్నం నగరానికి 114 కిలోమీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి 900 మీటర్ల ఎత్తులో అరకులోయ హిల్ స్టేషన్ ఉంటుంది. పర్వత శ్రేణుల నడుమ ఒదిగి ఉన్న ఈ ప్రాంతం ప్రకృతి రమణీయతకు ఆలవాలం. అరకులోయ కేవలం పర్యాటక కేంద్రంగానే కాదు.. లొకేషన్ల పరంగా సినిమా షూటింగ్ లకు కూడా గమ్యస్థానంగా నిలుస్తుంది.

అరకులోయకు రైలు, రోడ్డు మార్గాల ద్వారా చేరుకోవచ్చు. రోడ్డు మార్గం ద్వారా ఘాట్ రోడ్డు ప్రయాణంలో సుదూరంగా ఉండే జలపాతాలు, గుహలు, ఎత్తైన వంతెనలు కనిపిస్తూ ఊరిస్తుంటాయి. కానీ అక్కడికి చేరుకోవడం మాత్రం సాధ్యపడదు. అదే రైలు మార్గం ద్వారా ప్రయాణిస్తే ఈ అనుభూతులను ఆస్వాదించే అవకాశం లభిస్తుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులు బస్ లు, ఇతర వాహనాలను బుక్ చేసుకుని రావడం వలన ఈ ప్రయాణాన్ని మిస్ అవుతూ ఉంటారు. కొందరు విశాఖలో తమ



వాహనం దిగి రైలు ద్వారా అరకు చేరుకుని అక్కడ తిరిగి తమ వాహనాలను అందుకోవడం చేస్తుంటారు. రైలు ప్రయాణాన్ని మిస్ కాకూడదనుకుంటే ఇది ఒక చక్కని ఐడియా. కిరండూల్ వెళ్లే ప్యాసింజర్ రైలు విశాఖపట్నం స్టేషన్ నుంచి ప్రతిరోజు ఉదయం 7.10 గంటలకు బయలుదేరుతుంది. రైల్వేశాఖ టూరిస్టుల కోసం ఈ రైలుకు అదనంగా అద్దాల బోగీని జత చేసింది. ఇది మిస్ అయితే అరకు వెళ్లే రైలు మరొకటి లభించదు. కాబట్టి ముందుగా ప్లాన్ చేసుకుని స్టేషన్ కు చేరుకోవడం మంచిది. అరకులోయ పర్యటనకు వెళ్లే టూరిస్టులు తప్పక చూడాల్సిన ప్రదేశం బొర్రాగుహలు. ప్రకృతి చిత్రించిన ఈ అద్భుతం సుమారు 10 లక్షల ఏళ్ల క్రితం ఏర్పడినదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బ్రిటిష్ భౌగోళిక శాస్త్రవేత్త విలియం కింగ్ 1807లో బొర్రాగుహలను కనుగొన్నారు. ఇక్కడ సుమారు 50 వేల సంవత్సరాల నాటి రాతి పనిముట్లు దొరకడంతో ఇక్కడ ఆదిమానవులు జీవించేవారని శాస్త్రవేత్తలు నిర్ధారణకు వచ్చారు. ఏపీ పర్యాటక



శాఖ 1990లో ఈ గుహలను తమ ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి చేసింది. గుహల బయట ఉద్యాన మొక్కల పెంపకం, గుహలను వీక్షించే విధంగా లైట్లను ఏర్పాటు చేశారు. దీంతో బొర్రాగుహలను సందర్శించే పర్యటకుల సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతుంది. అరకు నుంచి 36 కిలోమీటర్ల దూరంలో బొర్రా గుహలు ఉన్నాయి. విశాఖ నుంచి రైలులో వచ్చే ప్రయాణీకులు బొర్రా స్టేషన్ లో దిగి ఇక్కడికి సులభంగా చేరుకోవచ్చు. రోడ్డు మార్గం ద్వారా వచ్చే ప్రయాణీకులు ముందుగా బొర్రా గుహలను సందర్శించి అరకు వెళ్లవచ్చు. బొర్రా గుహల నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో కటికి జలపాతం ఉంటుంది. ఇక్కడికి స్థానిక జీప్ లలో వెళ్లడం ఒక్కటే మార్గం. రోడ్డు అంతా రాళ్లు తేలి ఉండడంతో ఇతర వాహనాల్లో వెళ్లడం క్లిష్టతరంగా ఉంటుంది. పార్కింగ్ పాయింట్ కు చేరుకున్న తరువాత సుమారు 500 మీటర్లు నడిచి జలపాతం చేరుకోవాల్సి ఉంటుంది. 50 అడుగులకు పైగా ఎత్తు నుంచి జాలువారే కటికి జలపాతాన్ని చూస్తే అలసటలను,

ప్రయాణంలో ఇబ్బందులను టూరిస్టులు ఇట్టే మరచిపోతారు. అక్కడ గుడారాలు వేసుకుని వంట చేసుకోవడంతో పాటు పర్వతారోహణ, జలపాతం అడుగున మడుగులో స్నానాలు చేస్తూ పర్యాటకులు సేదతీరుతుంటారు. అనంతగిరికి సమీపంలో ఉండే ఈ జలపాతం అరకు మార్గంలోని ప్రధాన పర్యాటక ఆకర్షణల్లో ఒకటి. బొర్రా గుహలు, కటికి జలపాతాలను సందర్శించిన వారు సమీపంలోని తాటిపూడి జలపాతాన్ని కూడా సందర్శిస్తారు. అరకు రైల్వే స్టేషన్ నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో పద్మాపురం గార్డెన్స్ ఉంటుంది. అనేక రకాల పుష్పజాతులు, మొక్కలు, ఆకట్టుకునే ల్యాండ్ స్కేపింగ్ దీని ప్రత్యేకతలు. సువిశాలమైన గార్డెన్స్ మొత్తం తిరిగేందుకు చిన్న రైలుబండి సదుపాయం కూడా ఇక్కడ ఉంటుంది. అరకు పర్యటనకు వచ్చే టూరిస్టులు కుటుంబంతో సహా వచ్చి సరదాగా గడిపేందుకు ఇది ఒక చక్కని ప్రదేశం. అరకులోయ కూడలిలో ఉండే గిరిజన మ్యూజియం ఈ ప్రాంత సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతుంది.

బోటు షికారుతో పాటు పచ్చని పరిసరాలు, ఎంతో సహజంగా కనిపించే గిరిజనుల ప్రతిమలు ఆకట్టుకుంటాయి. రెండంతస్తుల్లో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం సందర్శన గిరిపుత్రుల జీవినవిధానాన్ని కళ్లకు కడుతుంది. మ్యూజియం ఆవరణలో స్టాల్స్ ద్వారా గిరిజనులు తయారు చేసిన వివిధ వస్తువులు, కాఫీ తదితర సామగ్రిని టూరిస్టులు కొనుగోలు చేయవచ్చు. అరకు నుంచి 16 కిలోమీటర్ల దూరంలో చాపరాయి జలపాతం ఉంది. నీటి ప్రవాహంతో నునుపుదేరాయా అనే విధంగా కనిపించే బండరాళ్లపై జలపాతం ప్రవాహాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. ఇక్కడ ఫోటోలు దిగేందుకు టూరిస్టులు ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. ముఖ్యంగా ఇక్కడ లభించే బొంగులో చికెన్ ను మాంసాహారప్రియులు లొట్టలేసుకుని తింటుంటారు.

# తలలో పేలు పడ్డాయా?

పెద్దలతో పాటు పిల్లల్ని ఎక్కువగా ఇబ్బంది పెట్టే సమస్య తలలో పేలు. తలలో పేలు ఏర్పడితే వాటిని వదిలించుకోవడం కష్టం. చూస్తుండగానే వాటి సంఖ్య పెరిగిపోతుంది. పేలు ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తాయి. పేలు సమస్యను తొలగించడానికి కొన్ని ఇంటి నివారణలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఆ చిట్కాలపై ఓ లుక్కేద్దాం. ఈ రోజుల్లో చాలా మంది జుట్టుకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో జుట్టు దురద కూడా ఒకటి. చాలా మందికి చుండ్రు లేదా జిడ్డుతో కూడిన తల వల్ల ఈ సమస్య తలెత్తవచ్చు. దురదకి షాంపూ, కండిషనర్ ట్రై చేసినా ఫలితం లేకపోకపోతే అది తలలో పేల సమస్య కావచ్చు. తలలో పేలు అసౌకర్యం కలిగించడమే కాకుండా వేగంగా వ్యాపిస్తాయి. వీటికి సకాలంలో చికిత్స అవసరం. పేలు దురద, చికాకు, అలెర్జీ ప్రతిచర్యలకు కారణమవుతాయి. పేలు సాధారణంగా సోకిన వ్యక్తిని తాకడం ద్వారా వ్యాపిస్తాయి. ఈ బాధితుల్లో పిల్లలు ఎక్కువగా ఉంటారు. కుటుంబంలో ఎవరికైనా పేలు ఉంటే అవి ఇతరులకు వ్యాపిస్తాయి. అదే దువ్వెన, టవల్ లేదా దిండును ఉపయోగించడం వల్ల కూడా పేలు వ్యాపిస్తాయి. అయితే, పేలు సమస్యను పోగొట్టడానికి కొన్ని ఇంటి చిట్కాలు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఆ చిట్కాలేంటో ఇప్పుడు చుద్దాం.

తలలో పేలు సమస్యకు వేప నూనె అత్యంత ప్రభావవంతమైన గృహ నివారణ. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలున్నాయి. ఇవి పేలు, వాటి గుడ్లను చంపడంలో సాయపడతాయి. దీని అప్లై చేయడం చాలా సులభం. ఇందుకోసం రోజూ రాత్రి పడుకునే ముందు జుట్టు మూలాలకు వేప నూనెను పూర్తిగా అప్లై చేయండి. ఆ తర్వాత తలను టోపి లేదా గుడ్డలో కప్పండి. ఉదయం షాంపూతో స్నానం చేయండి. ఒకటి లేదా రెండు సార్లు వేప నూనె అప్లై చేసినా వెంటనే ఫలితం కనిపిస్తుంది. పేలు సమస్య తగ్గుముఖం పడుతుంది. వెనిగర్ పేలు గుడ్లను వదులుగా చేయడానికి సాయపడుతుంది. వాటిని దువ్వడం సులభం చేస్తుంది. అర కప్పు వైట్ వెనిగర్‌ను ఒక కప్పు నీటితో కలిపి ద్రావణాన్ని రెడీ చేయండి. ఈ ద్రావణాన్ని మీ తలకు అప్లై చేయండి. అరగంట పాటు తలపై టోపీతో కప్పి, ఆపై పూర్తిగా దువ్వండి. ఇది గుడ్లను తొలగిస్తుంది. అంతేకాకుండా పేలు సంఖ్యను తగ్గిస్తుంది. టీ ట్రీ ఆయిల్ అనేది సహజ క్రిమిసంహారక మందు. ఇది పేలను త్వరగా చంపుతుంది. ఇందుకోసం టీ ట్రీ ఆయిల్ యొక్క కొన్ని చుక్కలను కొబ్బరి నూనెతో కలిపి తలకు మసాజ్ చేయండి. 1 నుంచి 2 గంటలు అలాగే ఉంచి.. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత చక్కటి పళ్లున్న దువ్వెనతో మీ జుట్టును బాగా దువ్వండి. వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల పేలు, వాటి గుడ్ల సమస్య తొలగిపోతుంది. వంటగదిలో దొరికే వెల్లుల్లితో పేలు సమస్యను తగ్గించుకోవచ్చు. వెల్లుల్లికి బలమైన వాసన, క్రిమినాశక లక్షణాలు ఉంటాయి. ఇవి తలలో పేలు చంపడంలో ప్రభావవంతంగా ఉంటాయి. ఇందుకోసం 8 నుంచి 10 వెల్లుల్లి రెబ్బల్ని రుబ్బి కొద్ది నిమ్మరసం కలపండి. ఆ తర్వాత ఈ పేస్టును తలకు అప్లై చేయండి. 30 నిమిషాల తర్వాత, తేలికపాటి షాంపూతో జుట్టును వాష్ చేసుకోవాలి. వెల్లుల్లి ఘాటైన వాసన పేలును చంపుతుంది. అంతేకాకుండా అవి తిరిగి పడకుండా నిరోధిస్తుంది. ఉల్లిపాయ రసం



తలలో పేలను తొలగించడానికి చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇందుకోసం.. ఉల్లిపాయను మెత్తగా రుబ్బి, తాజా రసాన్ని తీయండి. ఆ రసాన్ని జుట్టుకు మూలాల నుంచి మొత్తం అప్లై అయ్యేలా రాయండి. రాత్రిపూట ఇలా అప్లై చేయండి. ఉదయం షాంపూతో జుట్టును వాష్ చేసుకోవాలి. ఈ చిట్కా వల్ల పేలు మాత్రమే కాకుండా చుండ్రు సమస్య కూడా తొలగిపోతుంది.

పేలు సమస్యను తొలగించడానికి దువ్వెన మరో మంచి మార్గం. తడి జుట్టును చక్కటి పేల దువ్వెతో బాగా దువ్వాలి. ముందుగా జుట్టును మృదువుగా చేయడానికి కండిషనర్ అప్లై చేయండి. ఆ తర్వాత పేల దువ్వెనతో మొత్తం తలను సున్నితంగా దువ్వండి. ఇది పేలు, వాటి గుడ్లను తొలగిస్తుంది. పేలు పూర్తిగా పోయే వరకు ప్రతి రెండు మూడు రోజులకు ఈ పద్ధతిని రిపీట్ చేయండి.

# శబరిమలకు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక 60 రైళ్లు



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** శబరిమల భక్తులకు కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించింది. చర్లపల్లి నుంచి ఏపీ మీదుగా ఈ ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ఈ మేరకు 60 రైళ్లను ప్రకటించిన రైల్వే అధికారులు ఈ నెల 7 నుంచే రిజర్వేషన్ అవకాశం కల్పించారు. ఈ రైళ్లు చర్లపల్లిలో బయల్దేరే రైళ్లు నల్లగొండ, మిర్యాలగూడ, గుంటూరు మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. అదే విధంగా మచిలీపట్నం, నర్సాపూర్ నుంచి కూడా ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. ఈ మేరకు రైళ్ల షెడ్యూల్, హాల్ట్ స్టేషన్లు.. పూర్తి వివరాలను దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు.

హైదరాబాద్ మహానగరంతో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల కోసం దక్షిణ మధ్య చర్లపల్లి నుంచి ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల మీదుగా నిత్యం రాకపోకలు సాగించే శబరి సూపర్?ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లో రిజర్వేషన్లు పూర్తికాగా, అదనపు రైళ్లు, ప్రైవేటు వాహనాల కోసం అయ్యప్ప భక్తులు వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ తొలి విడతగా 60 ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్ల బుకింగ్ ఈ నెల 7 నుంచి అందుబాటులోకి వచ్చింది.

ఇందులో చర్లపల్లి నుంచి కొల్లాం (రైలు నంబర్ 07107)- నవంబర్ 17, 24, డిసెంబర్ 1, 8, 15, 22, 29, జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరనున్నాయి. ఇవి మరుసటి రోజు కొల్లాం చేరుకుని తిరిగి అక్కడి నుంచి బయల్దేరనున్నాయి. ప్రత్యేక రైళ్లు నల్లగొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల మీదుగా గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయని అధికారులు వెల్లడించారు. కొల్లాం నుంచి (రైలు నంబర్ 07108)- నవంబర్ 19, 26, డిసెంబర్ 3, 10, 17, 24, 31, జనవరి 7, 14, 21 తేదీల్లో చర్లపల్లికి బయల్దేరుతాయి.

మచిలీపట్నం టు కొల్లాం స్పెషల్ రైలు (నంబర్ 07101) నవంబర్ 14, 21, 28, డిసెంబర్ 26, జనవరి 2న బయల్దేరుతుంది. తిరిగి మర్నాడు కొల్లా చేరుకుని అక్కడి నుంచి కొల్లాం టు మచిలీపట్నం స్పెషల్ రైలు (నంబర్ 07102) నవంబర్ 16,23, 30, డిసెంబర్ 28, జనవరి 4న బయల్దేరి మర్నాడు మచిలీపట్నం చేరుకుంటుంది.

మచిలీపట్నం టు కొల్లాం స్పెషల్ రైలు (నంబర్ 07103) డిసెంబర్ 5, 12, 19, జనవరి 9, 16తేదీల్లో మచిలీపట్నం నుంచి బయల్దేరనుంది.

ఈ రైలు పెడన, గుడ్లవల్లేరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట, రేణిగుంట జంక్షన్ మీదుగా కొల్లాం చేరుకుంటుంది. తిరిగి అక్కడి నుంచి (రైలు నంబర్ 07104) డిసెంబర్ 7, 14, 21, జనవరి 11, 18 తేదీల్లో బయల్దేరి మరుసటిరోజు మచిలీపట్నం చేరుకుంటుంది. నర్సాపూర్ టు కొల్లాం స్పెషల్ రైలు (నంబర్ 07105) నవంబర్ 16, 23, 30, డిసెంబర్ 7, 14, 21, 28, జనవరి 4, 11, 18 తేదీల్లో నర్సాపూర్ నుంచి బయల్దేరనుంది. ఈ రైలు పాలకొల్లు, భీమవరం, విజయవాడ మీదుగా, తెనాలి, గూడూరు, రేణిగుంట జంక్షన్ మీదుగా కొల్లాం చేరుకుంటుంది. తిరిగి అక్కడి నుంచి (రైలు నంబర్ 07106) నవంబర్ 18, 25, డిసెంబర్ 2, 9, 16, 23, 30, జనవరి 6, 13, 20 తేదీల్లో బయల్దేరి మరుసటిరోజు నర్సాపూర్ చేరుకుంటుంది.

# ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే ప్రయత్నం దుర్మార్గం: అమర్‌నాథ్



**అనకాపల్లి, పతాకం న్యూస్:** ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే ప్రయత్నం ఓ దుర్మార్గ విధానమన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విజన్‌లో భాగంగా స్థాపించబడిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, అనేక పేద కుటుంబాలకు ఆశగా మారాయన్నారు. అలాంటి సంస్థలను ప్రైవేటు వర్గాలకు అప్పగించాలన్న ప్రభుత్వం దురాలోచన చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ తీరును ప్రశ్నించేందుకు, ప్రజల నిబద్ధతను నిరూపించేందుకు, కోటి మంది సంతకాల రూపంలో అభిప్రాయాన్ని గవర్నర్‌కు అందజేస్తా మన్నారు. ప్రజలే నిజమైన తీర్పరిగా నిలవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమానికి కర్తవ్యంగా వ్యవహరిస్తోందని చెప్పారు. తన పదవీ కాలంలో ఒక్క మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేని చంద్రబాబు నాయుడు, ఇప్పుడు జగనన్న వేసిన బాటను అడ్డుకుంటున్నారన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో రెండు సంవత్సరాలు కోవిడ్ వైరస్‌తో పోరాడుతూ మిగిలిన మూడేళ్లలో 17 కళాశాలలు తెచ్చిన ఘనత జగన్‌కే చెందుతుందన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప విజయం అని పేర్కొన్నారు.పార్టీ కార్యకర్తల పట్ల ఎల్లవేళలా భరోసా ఇచ్చిన అమర్నాథ్ కార్యకర్తల సమస్యల విషయంలో రాజీకి అవకాశమే లేదన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే, పార్టీ పూర్తిగా వారి వెనుక నిలుస్తుందని స్పష్టం చేశారు. పార్టీ కమిటీల బలోపేతానికి దిశానిర్దేశం చేస్తూ, అన్ని సామాజిక వర్గాల కమిటీలను బలోపేతం చేయాలని, త్వరలోనే వారికి గుర్తింపు కార్డులు అందిస్తామన్నారు .కార్యకర్తలతో పేరుపేరునా మాట్లాడిన అమర్నాథ్ వారిలో నిబద్ధత, విశ్వాసం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబమని, కార్యకర్తలు, నాయకుల కష్ట నష్టాలలో తోడుగా వుంటానన్నారు. కలసికట్టుగా పార్టీని బలోపేతంచేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి నాయుడు, మండల కన్వీనర్ జగ్గారావు, మాజీ డిసిసి బ్యాంక్ డైరెక్టర్ సత్యదేవ్, ప్రోటోకాల్ జెడ్పిటిసి తలారి ఆదిమూర్తి వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.




# పెళ్లి తర్వాత కోహ్లీ చాలా మారిపోయాడు: కైఫ్



టీమిండియా పరుగుల యంత్రం, ఆధునిక క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ నవంబరు 5న 37వ వసంతంలోకి అడుగుపెట్టాడు. ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, తన సుదీర్ఘ కెరీర్ చివరి దశలో ఉన్నాడు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని పలువురు మాజీ క్రికెటర్లు అతడిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్... అనేక సంవత్సరాలుగా కోహ్లీలో వచ్చిన మార్పులను ఆసక్తికరంగా వివరించాడు. తన యూట్యూబ్ ఛానల్‌లో ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, "గతంతో పోలిస్తే విరాట్ కోహ్లీ ఇప్పుడు చాలా ప్రశాంతంగా కనిపిస్తున్నాడు. అతనొక తండ్రి. పెళ్లికి ముందు, పెళ్లి తర్వాత కోహ్లీలో చాలా తేడా గమనించవచ్చు... ముఖ్యంగా పెళ్లయిన తర్వాత చాలా మారిపోయాడు" అని వెల్లడించాడు. ఐపీఎల్‌లో జరిగిన ఒక సంఘటనను కైఫ్ గుర్తుచేసుకున్నాడు. "ఒక మ్యాచ్‌లో కగిసో రబాడా బౌలింగ్‌లో కోహ్లీ క్రీజు వదిలి ముందుకొచ్చి బౌండరీ కొట్టాడు. ఆ మ్యాచ్ తర్వాత నేను మాట్లాడినప్పుడు, 'రబాడాపై ఆరంభంలోనే దాడి చేయకపోతే, అతను నన్ను ఆడనిచ్చేవాడు కాదు. అందుకే తొలి బంతికే ఎదురుదాడి చేయాలనుకున్నా' అని నాతో చెప్పాడు. ఆటపై అతనికున్న అవగాహన, ప్రశాంతతతో పాటు మెరుగైంది" అని కైఫ్ వివరించాడు.అదే సమయంలో, మైదానం బయట మాత్రం కోహ్లీలో ఎలాంటి మార్పు రాలేదని కైఫ్ స్పష్టం చేశాడు. "ఇన్ని సంవత్సరాల అనుభవం తర్వాత కూడా అతను నన్ను అదే గౌరవంతో పలకరిస్తాడు. ఒకప్పుడు 'బ్రదర్' అని పిలిస్తే, ఇప్పుడు కూడా అదే ఆప్యాయత చూపిస్తాడు. ఈ విషయంలో మాత్రం అతడు అస్సలు మారలేదు" అని తెలిపారు.

## వర్షం కారణంగా ఐదో టీ20 రద్దు...

# 2-1 తేడాతో సిరీస్ టీమిండియా కైవసం



ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత జట్టు 2-1 తేడాతో కైవసం చేసుకుంది. నేడు కీలకమైన ఐదో టీ20 మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియంలో శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో వర్షం, పిడుగుల కారణంగా ఆటను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో సిరీస్‌లో ఆధిక్యంలో ఉన్న భారత్ విజేతగా నిలిచింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. కేవలం 4.5 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 52 పరుగులు జోడించారు. అభిషేక్ శర్మ 13 బంతుల్లో 23 పరుగులు (ఒక ఫోర్, ఒక సిక్సర్), శుభ్‌మన్ గిల్ 16 బంతుల్లో 29 పరుగులు (6 ఫోర్లు) చేసి అజేయంగా నిలిచారు. భారత్ భారీ స్కోరు చేసేలా కనిపించిన దశలో వర్షం మొదలైంది.

వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు కూడా రావడంతో ఆటను నిలిపివేశారు. ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో, మైదానం ఆటకి అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షార్పణం అయింది. రెండో మ్యాచ్ లో ఆస్ట్రేలియా గెలవగా, ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌లలో భారత్ అద్భుత విజయాలు సాధించి 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, ఇప్పుడు చివరి మ్యాచ్ కూడా రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందారు.

ఈ సిరీస్ విజయంతో ఆస్ట్రేలియా గడ్డపై టీ20 సిరీస్‌లలో తమ ఘనమైన రికార్డును భారత్ కొనసాగించింది. గత 17 ఏళ్లుగా ఆస్ట్రేలియా గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ ను కూడా కోల్పోలేదు.




# రాజ్ నిడిమోరుతో సమంత వైరల్ అవుతున్న కొత్త ఫొటో!



స్టార్ హీరోయిన్ సమంత పెట్టిన ఓ ఇన్స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరుతో కలిసి ఉన్న ఫొటోను ఆమె షేర్ చేయడంతో, వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై మరోసారి ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే, ఈ ఫొటోకు ఆమె జతచేసిన క్యాప్షన్, రాసిన నోట్ చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా సమంత, రాజ్ నిడిమోరు మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. గతంలో వీరిద్దరూ సన్నిహితంగా ఉన్న కొన్ని ఫొటోలు బయటకు రావడం ఈ వదంతులకు మరింత బలం చేకూర్చింది. ఇదే సమయంలో రాజ్ నిడిమోరు భార్య సోషల్ మీడియాలో స్పందించిన తీరు కూడా ఈ ప్రచారానికి ఆజ్యం పోసింది.

ఈ నేపథ్యంలో తాజాగా సమంత షేర్ చేసిన ఫొటో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ఫొటోకు "కుటుంబం, స్నేహితులతో కలిసి ఉన్నాను" అని సమంత క్యాప్షన్ ఇచ్చారు. దీంతో పాటు తన కెరీర్ ప్రయాణం గురించి ఓ సుదీర్ఘమైన పోస్ట్ రాశారు. "గడిచిన ఏడాదిన్నర కాలంలో నా కెరీర్‌లో అత్యంత సాహసోపేతమైన అడుగులు వేశాను. రిస్క్ తీసుకుంటూ, నా అంతర్ దృష్టిని నమ్ముతూ ప్రయాణంలో ఎన్నో నేర్చుకుంటున్నాను. ఈ రోజు, నేను సాధించిన చిన్న విజయాలను వేడుక చేసుకుంటున్నాను" అని ఆమె పేర్కొన్నారు.

అంతేకాకుండా, "నేను కలిసిన వారిలో అత్యంత ప్రతిభావంతులు, కష్టపడి పనిచేసే నిజాయతీపరులతో పనిచేస్తున్నందుకు చాలా కృతజ్ఞతగా ఉంది. బలమైన నమ్మకంతో ఉన్నాను, ఇది ఆరంభం మాత్రమే" అని సమంత తన పోస్టులో వివరించారు. వదంతులు ఎలా ఉన్నా, సమంత తన పోస్టులో వృత్తిపరమైన విజయాలు, తనకు మద్దతుగా నిలిచిన వారి గురించే ప్రస్తావించడం గమనార్హం. దీంతో ఈ ఫొటోపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

## 15 నుంచి 'ఆహా'లో
# కె-ర్యాంప్ స్ట్రీమింగ్



కిరణ్ అబ్బవరం కొత్త సినిమా కె-ర్యాంప్ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఇందులోని కొన్ని సన్నివేశాలు, సాంగ్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. థియేటర్లలో ప్రేక్షకులు డ్యాన్స్ చేస్తూ రీల్స్ చేయడం, అవి సోషల్ మీడియాలో వైరల్ కావడం తెలిసిందే. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమా థియేటర్లలో మాస్ ప్రేక్షకులకు వినోదాన్ని పంచింది. జైన్స్ నాని దర్శకత్వంలో కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా, నరేష్ వీకే, సాయికుమార్, కామ్నా జెఠ్మలానీ కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలోకి వచ్చేస్తోంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం 'ఆహా' లో ఈ నెల 15 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని కె-ర్యాంప్ నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది.

## గ్లామరస్ పాత్రల్లో నటించేందుకు సిద్ధం
# నందితా శ్వేత



నటి నందితా శ్వేత 'అట్టకత్తి' మూవీ ద్వారా కోలీవుడ్‌కు పరిచయమై 'ఎదిర్‌నీచ్చల్'బీ 'ఇదర్కుదానే ఆశైపట్టాయ్ బాలకుమారా', 'ముండాసుపట్టి', 'అసురవధం', 'కపటధారి', 'రత్తం', 'రణం' తదితర చిత్రాల్లో నటించి తమిళ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ప్రస్తుతం తెలుగు, కన్నడ సినిమాల్లోనూ నటిస్తోంది. కొత్తగా వెబ్ సిరీస్ ల్లో నటించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఇప్పటి వరకు తన సినీ జైత్రయాత్రను గురించి ఆ బ్యూటీ మీడియాతో ముచ్చటించారు. సినిమాలంటే తనకు ఎంతో ఇష్టమని, చిన్నప్పటి నుండి సినిమాలు చూడటం అలవాటని చెబుతూ ఎవరైనా లక్ష్యం ఏమిటని అడిగితే సినిమాల్లో నటించడమేనని టక్కున బదులిచ్చేదానినన్నారు. సినిమాల్లో ఏదీ శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఓ మూవీ హిట్‌కొడితే మనమే పెద్ద స్టార్‌లమని గర్వపడకూడదని తెలిపింది. ఒకే మూవీతో ఎవరూ కోటీశ్వరులు కాలేరని, అంచెలంచెలుగా మంచి పాత్రలను ఎంపిక చేసుకుని నటిస్తేనే టాప్ పొజిషన్‌కు వస్తారని చెబుతోంది.. ఫస్ట్‌మూవీలో నటించాక మూడేళ్లు చదివేందుకు వెళ్ళిపోయానని, కాలేజీ చదువులు పూర్తయిన తర్వాత తొలిసారిగా నటించిన తమిళ మూవీయే 'అట్టకత్తి' అని చెప్పింది. సినిమాల్లో తాను నేర్చుకున్న పాఠం ఏమిటంటే ఓర్పుగా ఉండటమేనని నవ్వుతూ తెలిపింది. స్టోరీకి అవసరమయితే గ్లామరస్ పాత్రలో నటించేందుకు కూడా తాను రెడీ అని నందితా శ్వేతా స్పష్టం చేసింది.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**